## టాటా కారు ఓనర్లకు గుడ్‌న్యూస్

ముంబై: ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటర్స్ తమ కస్టమర్ల కోసం దేశవ్యాప్తంగా మాన్సూన్ చెకప్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. జూన్ 6న ప్రారంభమైన ఈ క్యాంపులు 20వ తారీఖు వరకు కొనసాగుతాయని వివరించింది. 500 నగరాల్లో 1,090 ఆథరైజ్డ్ వర్క్‌షాప్‌లలో ఈ సర్వీసులు అందుబాటులో ఉంటాయని కంపెనీ పేర్కొంది. ఈ క్యాంపులో భాగంగా వాహనంలోని ముప్పై కీలక పాయింట్లను పరీక్షించే సమగ్ర హెల్త్ చెకప్ సేవలు పొందవచ్చని వివరించింది. కార్ టాప్ వాష్, ఒరిజినల్ స్పేర్ పార్ట్‌లు, ఇంజిన్ ఆయిల్, యాక్సెసరీలు, లేబర్ చార్జీలపై ప్రత్యేక డిస్కౌంట్లు పొందవచ్చని టాటా మోటార్స్ తెలిపింది.



ప్రభాత
# సూర్య
www.suryaa.news
తెలుగు జాతీయ దిన పత్రిక
వెల రూ.5/ - పేజీలు : 8 సోమవారం 9 జూన్ 2025 సంపుటి: 01, సంచిక : 34



విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## సామాజిక న్యాయానికే పెద్దపీట

- ఇద్దరు ఎస్సీ, ఒక బీసీ సామాజిక వర్గ నేతకు కేబినెట్ విస్తరణలో చోటు
- తాజా విస్తరణతో ఎనిమిదికి చేరనున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మంత్రుల సంఖ్య
- కేబినెట్‌లో సగానికి పైగా బడుగు, బలహీనవర్గాల నేతలు
- సీఎం రేవంత్‌తో కలిసి నలుగురు రెడ్డి మంత్రులు. వెలమ, బ్రాహ్మణ, కమ్మ వర్గాల నుంచి ఒక్కొక్కరు
- మలి విస్తరణలోనూ బీసీ, ఎస్టీలకు అవకాశం... చీఫ్ విప్ పదవి రెడ్డి సామాజికవర్గానికే

2

# ముగ్గురికే పట్టం

## మంత్రివర్గంలోకి గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ
- దైవసాక్షిగా ప్రమాణం చేసిన ముగ్గురు.. హాజరైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు
- సరిగ్గా 9 నిమిషాల్లో ముగిసిన కార్యక్రమం.. 12:13-12:22 గంటల మధ్య ప్రమాణం
- ఎట్టకేలకు ఏడాదిన్నర తర్వాత కుదిరిన ముహూర్తం.. 15కు చేరిన కేబినెట్ సభ్యుల సంఖ్య
- ఇంకా మూడు బెర్తులు ఖాళీనే..

2



## మహిళల అభివృద్ధే లక్ష్యంగా పనిచేశాం

- విద్యా, క్రీడలు, స్టార్టప్, సైన్స్ ఇలా అన్ని రంగాల్లో మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారు
- అంతర్జాతీయ వేదికలపైనా మన దేశ కీర్తిని పెంచుతున్నారు
- అనేక మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు
- మహిళా సాధికారతే లక్ష్యంగా ఎన్డీఏ సర్కార్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది.
- ప్రధాని నరేంద్ర మోదీ

3

# అసంతృప్తులకు చెక్

- విస్తరణలో వ్యూహాత్మకంగా వ్యవహరించిన అధిష్ఠానం
- ఒకటి బీసీ, రెండు ఎస్సీలకు కేటాయింపు..
- సుదర్శన్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు, మల్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి నారాజ్
- బలహీనవరాలకు కేటాయింపుతో బయటపడలేని స్థితి
- అసంతృప్తులకు మీనాక్షి నటరాజన్, మహేశ్ బుజ్జగింపు
- మూడు పెండింగ్ బెర్తుల్లో ఒకటి మైనారిటీకి దక్కే చాన్స్



హైదరాబాద్

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో వ్యూహాత్మకంగా వ్యవహరించడం ద్వారా.. అసంతృప్తులకు కాంగ్రెస్ అధిష్ఠానం చెక్ పెట్టింది. సామాజిక న్యాయం అంశాన్ని తెరపైకి తెచ్చి మంత్రి పదవుల్లో ఒకటి బీసీ, రెండు ఎస్సీలకు.. డిప్యూటీ స్పీకర్ పోస్టును ఎస్టీ లంబాడాకు కేటాయించడంద్వారా ఎవరూ తమ అసంతృప్తిని బాహాటంగా వ్యక్తపరచలేని పరిస్థితిని కల్పించింది. అదే సమయంలో అసంతృప్తులకు ఆశలు కల్పిస్తూ.. మూడు బెర్తులను - మిగతా2లో



## హైదరాబాద్‌కు ప్రభాకర్‌రావు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో నేడు జూబ్లీహిల్స్ ఠాణాలో విచారణ
- ప్రభాకర్‌రావుకు శంషాబాద్‌లో కస్టమ్స్ అధికారి స్వాగతం
- సీరియస్‌గా తీసుకున్న హైదరాబాద్ పోలీసులు

హైదరాబాద్/శంషాబాద్

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు ఆదివారం హైదరాబాద్ చేరుకున్నారు. కేసు నమోదవ్వగానే.. క్యాన్సర్ చికిత్స కోసం అమెరికా వెళ్లిన ప్రభాకర్‌రావు 14 నెలలుగా అక్కడే ఉండిపోయిన విషయం తెలిసిందే..! కేసు దర్యాప్తు చేస్తున్న సిట్ అధికారులు ఆయన పాస్‌పోర్టును రద్దు చేయించారు. సుప్రీం కోర్టు ఆయన పాస్‌పోర్టును పునరుద్ధరించి, వెనక్కి వచ్చేలా - మిగతా3లో

## రాబోయే ఎన్నికల్లో ఆ రెండు రాష్ట్రాల్లోనూ ఎన్డీఏ ప్రభుత్వం



- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా
- 2026లో అన్నా డీఎంకేతో కలిసి ప్రభుత్వ ఏర్పాటు
- బెంగాల్‌లోనూ గెలవబోయేది ఎన్డీఏ కూటమే
- డీఎంకే సర్కారు పాలనలో 100 శాతం ఫెయిలైంది
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కీలక వ్యాఖ్యలు

3

## మిస్ యూనివర్స్‌లో.. తెలుగు అందాలు

### నగరంలో ముగిసిన మిస్ యూనివర్స్ గ్రాండ్ ఫినాలే



- మిస్ యూనివర్స్ తెలంగాణ కశ్వి, మిస్ యూనివర్స్ ఆంధ్రప్రదేశ్ ప్రకృతి
- వారం రోజుల పాటు జరిగిన ఎంపికల రౌండ్స్
- తక్కువ సమయంలో ఎంపిక పూర్తిచేసిన నిర్వాహకులు
- హైదరాబాద్ సహకారం కీలకం : నిర్వాహక కమిటీ

హైదరాబాద్

మరో ప్రతిష్ఠాత్మక గ్లోబల్ ఫ్యాషన్ ఈవెంట్‌కు రెండు తెలుగు రాష్ట్రాలు సిద్ధంగా ఉన్నాయి. ఈ సారి నిర్వహించనున్న మిస్ యూనివర్స్ పోటీలకు సంబంధించి మిస్ ఇండియా ఎంపికకు రంగం సిద్ధమైంది. ఇందులో భాగంగా ప్రతి రాష్ట్రం నుంచి మిస్ యూనివర్స్ స్టేట్‌గా ఎంపిక చేసి, మిస్ యూనివర్స్ ఇండియా పోటీకి పంపిస్తారు. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల నుంచి మిస్ యూనివర్స్ తెలంగాణగా కశ్వి, - మిగతా2లో




## ముగిసిన వేసవి సెలవులు

- బడిబాటకు విద్యార్థుల సన్నద్ధం
- బుక్ స్టోర్స్, స్టేషనరీస్‌లో తల్లిదండ్రుల హడావుడి
- నూతన ఉత్సాహంతో విద్యార్థులు, చిన్నారులు..
- పిల్లల స్కూల్ సమయాలకు షెడ్యూల్ ప్రిపరేషన్

హైదరాబాద్

జూన్ తొలి వారంలోనే నగరంలోని ప్రముఖ బుక్ స్టోర్లు, స్టేషనరీ షాపులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో క్రిక్కిరిసిపోయాయి. నోటుబుక్స్, కవర్లు, బ్యాగులు, - మిగతా2లో

# మాగంటికి కన్నీటి వీడ్కోలు



- ఆదివారం తుదిశ్వాస విడిచిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే
- నివాళులర్పించిన సీఎం రేవంత్, భట్టి, నేతలు
- కన్నీటి పర్యంతమైన మాజీ సీఎం కేసీఆర్
- ఆస్పత్రి నుంచి మహాప్రస్థానం వరకు
- మాగంటి కుటుంబం వెంట కేటీఆర్, హరీశ్
- మాగంటి కుమారుడి వెంట ఉన్న హిమాన్షు
- చివరి చూపుకోసం భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

హైదరాబాద్

జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ (62) కన్నుమూశారు. ఈ నెల 5న మధ్యాహ్నం తీవ్ర గుండెపోటుతో గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రిలో చేరిన ఆయన.. చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున 5.45 గంటలకు తుదిశ్వాస విడిచారు. మాగంటి గోపీనాథ్‌కు భార్య, ముగ్గురు పిల్లలు వాత్సల్యనాథ్, అక్షర నాగ, దిశిర ఉన్నారు. ఆయన మృతి విషయం తెలిసి బీఆర్ఎస్ శ్రేణులు, అనుచరులు, మిత్రులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆయన - మిగతా3లో

# ముగ్గురికే పట్టం

హైదరాబాద్

రాష్ట్ర మంత్రులుగా గడ్డం వివేక్ వెంకటస్వామి (చెన్నూరు), అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (ధర్మపురి), వాకిటి శ్రీహరి ముదిరాజ్ (మక్తల్)లు ప్రమాణ స్వీకారం చేశారు. ఊహించినట్టుగానే ఈ దఫాలో ఈ ముగ్గురికే మంత్రులుగా అవకాశం లభించింది. ఆదివారం మధ్యాహ్నం 12:13 నిమిషాలకు రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో ముగ్గురు మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం సరిగ్గా 9 నిమిషాల్లో ముగిసింది. జాతీయ గీతాలాపన అనంతరం తొలుత వివేక్ వెంకటస్వామి, ఆ తర్వాత అడ్లూరి లక్ష్మణ్, అనంతరం వాకిటి శ్రీహరిల చేత గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రమాణం చేయించారు. దైవ సాక్షిగానే వివేక్ ఇంగ్లిష్‌లో, మిగిలిన ఇద్దరు తెలుగులో ప్రమాణం చేశారు. ఈ ముగ్గురిని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డిలు పూలబొకేలు ఇచ్చి అభినందించారు. ప్రమాణ స్వీకారం అనంతరం మరోమారు జాతీయగీతాలాపనతో 12:22 నిమిషాలకు ప్రమాణ కార్యక్రమం ముగిసింది.

నూతన మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ జి ప్రసాద్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీలతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కొత్త మంత్రుల కుటుంబ సభ్యులు, ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు.





ప్రమాణ స్వీకార అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డిలు, కేబినెట్ మంత్రులు గ్రూప్ ఫొటో దిగారు.

**మరో మూడు బెర్తులు ఖాళీగానే...**

కొత్తగా ముగ్గురు ప్రమాణం చేయడంతో రాష్ట్ర మంత్రివర్గ సభ్యుల సంఖ్య 15కు చేరింది. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, మరో 11 మంది కేబినెట్‌లో ఉన్నారు. వీరికి తోడు మరో ముగ్గురు కొత్తగా మంత్రులు కాగా, ఇంకా మూడు బెర్తులు ఖాళీగానే ఉండిపోయాయి. ఈ మూడు బెర్తులను కూడా వీలున్నంత త్వరలోనే భర్తీ చేయాలనే యోచనలో అధిష్టానం ఉన్నట్టు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం రెండో దఫా కేబినెట్ విస్తరణ ఉంటుందనే చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతోంది. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన సరిగ్గా సంవత్సరం ఏడు నెలల తర్వాత విస్తరణకు ముహూర్తం కుదిరింది. 2023, డిసెంబర్ 7న సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగా, మళ్లీ 2025, జూన్ 8న తొలిదఫా విస్తరణ జరిగింది. అదిగో.. ఇదిగో అంటూ పలుమార్లు వాయిదా పడిన అనంతరం ఎట్టకేలకు ముగ్గురిని కేబినెట్‌లో తీసుకునేందుకు కాంగ్రెస్ అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం గమనార్హం.

# సామాజిక న్యాయానికే పెద్దపీట

హైదరాబాద్

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సామాజిక న్యాయానికే పెద్దపీట వేసింది. ఇప్పటికే ఉన్న కేబినెట్ కూర్పును బేరీజు వేసుకొని మరీ సామాజిక న్యాయం కల్పించామనే సంకేతాలు ప్రజల్లోకి వెళ్లేలా మంత్రులను ఎంపిక చేసింది. ఇద్దరు ఎస్సీ, ఒక బీసీ నాయకుడికి మాత్రమే విస్తరణలో అవకాశం కల్పించింది. విస్తరణకు ముందు రాష్ట్ర కేబినెట్‌లో ఉన్న 12 మంది మంత్రుల్లో (ముఖ్యమంత్రితో సహా) నలుగురు రెడ్డి, వెలమ, బ్రాహ్మణ, కమ్మ సామాజిక వర్గాల నుంచి ఒక్కొక్కరు చొప్పున ఏడుగురు అగ్రవర్ణాలకు చెందిన మంత్రులున్నారు.

వీరితోపాటు ఇద్దరు బీసీ, ఇద్దరు ఎస్సీ, ఒక ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన వారు కేబినెట్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలో మరో ముగ్గురు బీసీ, ఎస్సీ నేతలకు కేబినెట్‌లో అవకాశం కల్పించింది. దీంతో ప్రస్తుతం కేబినెట్‌లోని 15 మంది సభ్యు ల్లో అగ్రవర్ణాల కంటే అధికంగా 8 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలకు స్థానం కల్పించినట్టయ్యింది. ఓసీ నేతలను ఏడుగురికి మాత్రమే పరిమితం చేసింది. కేబినెట్‌లో ఓసీల కంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులను ఎక్కువ మందికి అవకాశం కల్పించడం ద్వారా సగానికిపైగా ఆయా సామాజిక వర్గాలకు చెందిన నేతలుండేలా జాగ్రత్త తీసుకుందని స్పష్టమవుతోంది.

ఇందుకోసం రెడ్డి సామాజిక వర్గాల నేతల్లో మంత్రి పదవులు చేపట్టేందుకు అర్హులైన సుదర్శన్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, వెలమ వర్గానికి చెందిన ప్రేమ్‌సాగర్‌రావు లాంటి నేతలను కూడా పట్టించుకోలేదు. ఇదే క్రమంలో సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని సీఎం రేవంత్, ప్రేమ్‌సాగర్‌రావుకు అవకాశం ఇవ్వాలన్న డిప్యూటీ సీఎం భట్టిల విజ్ఞప్తులు, మంత్రి పదవి ఇస్తామని అటు అసెంబ్లీ, ఇటు లోక్‌సభ ఎన్నికలకు ముందు రాజగోపాల్‌రెడ్డికి ఇచ్చిన హామీలను కూడా కాంగ్రెస్ అధిష్టానం పక్కన పెట్టడం గమనార్హం.

**కీలక పదవులూ వారికే**

మంత్రివర్గం సంగతి అటుంచితే.. అసెంబ్లీలో మిగిలిన పదవుల్లోనూ ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకే ప్రాధాన్యం లభించింది. అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్ (ఎస్సీ) ఉండగా ఎస్టీ (లంబాడా) వర్గానికి చెందిన డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌కు డిప్యూటీ స్పీకర్‌గా అవకాశం కల్పించనుంది. ప్రస్తుతం విప్‌గా ఉన్న అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ (ఎస్సీ)కి మంత్రివర్గంలో అవకాశం కల్పించగా, మిగిలిన ఇద్దరు ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్యలు బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారే. ఈ నేపథ్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్థానంలో ఖాళీ అయిన విప్‌తోపాటు చీఫ్ విప్ పదవులు మాత్రమే అగ్రవర్ణాలకు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి.

లేదంటే అడ్లూరి లక్ష్మణ్ స్థానాన్ని మరోమారు ఎస్సీ నేతతో భర్తీ చేస్తే..ఒక్క చీఫ్ విప్ మాత్రమే రెడ్డి సామాజికవర్గానికి వస్తుంది. ఈ పదవిని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డిలలో ఒకరిని వరించే అవకాశాలున్నాయి. స్థానిక ఎన్నికల అనంతరం మరోమారు కేబినెట్ విస్తరణ ఉంటుందనే వార్తలు కూడా వస్తున్నాయి. ఆదివారం జరిగిన విస్తరణ అనంతరం కేబినెట్‌లో నియమించుకునేందుకు వీలున్న మూడు స్థానాలను అప్పుడు భర్తీ చేయొచ్చు.

అప్పుడు కూడా కేవలం ఒక్కటి మాత్రమే అగ్రవర్ణాలకు వస్తుందని, ఒకటి బీసీ, మరోటి ఎస్టీ లేదా మైనార్టీ సామాజికవర్గాలకు కేటాయిస్తారనే చర్చ జరుగుతోంది. మొత్తం మీద తాజా విస్తరణ తరహాలోనే భవిష్యత్‌లో జరిగే విస్తరణలోనూ అగ్రవర్ణాలతో పోలిస్తే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నేతలకే ప్రాధాన్యం ఇవ్వాలని, అగ్రవర్ణాలకు ఇతర పదవులు కేటాయించాలనే యోచనలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉన్నట్టు అర్థమవుతోంది.

# మిస్ యూనివర్స్‌లో.. తెలుగు అందాలు

-మొదటిపేజీ తరువాయి

మిస్ యూనివర్స్ ఆంధ్రప్రదేశ్‌గా ప్రకృతి ఎంపిక అయ్యారు. హైదరాబాద్ అజీజ్ నగర్‌లోని ధారా రిసార్ట్‌లో నిర్వహించిన మిస్ యూనివర్స్ గ్రాండ్ ఫినాలేలో ఈ అందాల ముద్దుగుమ్మలను ఎంపిక చేశారు. మిస్ యూనివర్స్ ఎంపికలో భాగంగా నిర్వహించిన గ్రాండ్ ఫినాలే కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి 30 మంది పోటీదారులు పాల్గొని ర్యాంప్ వాక్ చేసి అహూతులను అలరించారు. డిజైనర్ చారు పరాశర్, గత ఏడాది మిస్ యూనివర్స్ రన్నర్ అప్ రూపూజనే విసో, మిస్ ఇండియా యూనివర్స్ ఫ్రాంచైజ్ హెడ్ అంజద్ ఈ షోకి జడ్జిలుగా వ్యవహరించారు. ఈ గ్రాండ్ ఫినాలేలో తెలంగాణ రన్నరప్‌లుగా సృష్టి, రితిక నిలువగా.. సలోని, తనుశ్రీ ఆంధ్రప్రదేశ్ పేజెంట్ రన్నరప్‌లుగా నిలిచారు. ఈ ఫ్యాషన్ ఈవెంట్‌కు సినీ, రాజకీయ ప్రముఖులు, పలువురు వ్యాపారవేత్తలు హాజరయ్యారు.

**వనరుల వల్లే..**

హైదరాబాద్‌లో ఉన్న వనరులు సమయానుకూలంగా ఉన్నందుకే ఈ షోను కేవలం రోజుల వ్యవధిలో సూపర్ సక్సెస్ చేయగలిగామని తెలంగాణ ఎడిషన్ డైరెక్టర్ ప్రసాద్ గారపాటి తెలిపారు.

**రేస్‌లో తెలుగు అమ్మాయిలు..**

మిస్ వరల్డ్ పోటీల తర్వాత అతి తక్కువ సమయం ఉన్నప్పటికీ కూడా మిస్ యూనివర్స్ పేజెంట్‌కి హైదరాబాద్ నగరం అన్ని విధాలుగా సహకరించిందని



ఈవెంట్ నిర్వాహకురాలు, ఆంధ్రప్రదేశ్ ఎడిషన్ డైరెక్టర్ డాక్టర్ సునీత తెలిపారు. చాలా తక్కువ సమయమే ఉన్నా.. పోటీదారులు అందరూ చాలా శ్రమించి అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనలను చూపారని కొనియాడారు. వారం రోజుల పాటు జరిగిన ఫ్యాషన్, టాలెంట్, డ్రెస్సింగ్ వంటి విభిన్న రౌండ్స్‌లో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 30 మంది పాల్గొని తమ నైపుణ్యాలను గ్లామర్ ఇమేజ్‌ను అద్భుతంగా ప్రదర్శించారని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే తెలుగు అమ్మాయిలు మోడలింగ్‌లో రాణిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయి పేజెంట్‌లో తమ సత్తా చాటుతున్నారు. ఈసారి మిస్ యూనివర్స్ ఇండియా ఎంపికలో తెలుగు మోడల్స్ టాప్‌లో ఉన్నారు. ఈ గ్లోబల్ పేజెంట్‌కు పోటీనిచ్చేలా మన అమ్మాయిలకు ప్రత్యేక శిక్షణ అందించాం. ఇందులో భాగంగా విదేశాల్లో మోడట్స్‌కు ట్రైనింగ్ ఇచ్చే ప్రముఖ బ్యూటీ పేజెంట్స్ ట్రైనర్, కొరియోగ్రాఫర్ ఆంటోనీ గుంజ్వాలెస్‌తో శిక్షణ అందించాం.

## అసంతృప్తులకు చెక్

-మొదటిపేజీ తరువాయి

పెండింగ్‌లో పెట్టింది. ఆశించిన పదవి దక్కక నారాజ్ అయిన నేతలను పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ బుజ్జగించే పనిలో పడ్డారు. ఏదేమైనా మంత్రివర్గ విస్తరణతో ఏర్పడిన తుపాను.. టీ కప్పులో తుపానుగానే తేలిపోతుందన్న ధీమాను పార్టీ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తమకు మంత్రివర్గంలో చోటు కల్పించాల్సిందేనంటూ రాజగోపాల్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి పట్టుపడుతూ వస్తున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి తనకు చోటు కల్పించాలంటూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి గట్టి ప్రయత్నమే చేశారు. మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డికి చోటు కోసం సీఎం రేవంత్‌రెడ్డి.. ప్రేమ్‌సాగర్‌రావుకు చోటు కోసం డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఇక.. మంత్రివర్గంలో మాదిగలకు చోటు కల్పించాలంటూ ఆ వర్గం ఎమ్మెల్యేలు అధిష్ఠానంపై ఒత్తిడి పెంచారు. ఓసీల్లో రాజగోపాల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు, మల్‌రెడ్డి రంగారెడ్డితో పాటు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు.. మంత్రివర్గంలో చోటుకోసం తీవ్రంగా ప్రయత్నాలు చేశారు. ఈ నేపథ్యంలో జాతీయ స్థాయిలో సామాజిక న్యాయాన్ని అజెండాగా తీసుకున్న అధిష్ఠానం.. అదే అస్త్రాన్ని రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ విషయంలోనూ ప్రయోగించింది.

**బుజ్జగింపులు..**

విస్తరణలో చోటు దక్కుతుందని గట్టి విశ్వాసంతో ఉన్న రాజగోపాల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు, మల్‌రెడ్డి రంగారెడ్డి అధిష్ఠానం నిర్ణయంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. మల్‌రెడ్డి తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూ రాహుల్‌గాంధీకి లేఖ రాసి.. ఆ లేఖను విడుదల చేసేందుకు పత్రికా సమావేశం పెట్టాలని కూడా నిర్ణయించుకున్నారు. విషయం తెలిసి వెంటనే రంగంలోకి దిగిన పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ బుజ్జగింపుల పర్వానికి తెరతీశారు. తొలుత ప్రేమ్‌సాగర్‌రావు, సుదర్శన్‌రెడ్డి నివాసాలకు వెళ్లి వారిని కలిశారు. ఇది అధిష్ఠానం తీసుకున్న నిర్ణయమని వారికి వివరించారు. అయితే కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్నామని గుర్తుచేసిన వారు.. పార్టీ గెలుపు కోసం తాము ఏ విధంగా కష్టపడిందీ వివరించారు. "మంత్రివర్గంలో చోటు దగ్గరికి వచ్చేసరికి కులం అడ్డొచ్చిందా" అని సుదర్శన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. అయితే పార్టీ గెలుపు కోసం వారు చేసిన కృషి అధిష్ఠానం దృష్టిలో ఉందని, తగిన సమయంలో తప్పకుండా న్యాయం చేస్తుందని మీనాక్షి నటరాజన్, మహేశ్‌గౌడ్ వారికి భరోసా ఇచ్చారు. అలాగే చిలుకూరు దగ్గర ఓ ఫామ్‌హౌస్‌లో ఉన్న రాజగోపాల్‌రెడ్డిని కలిసిన మీనాక్షి నటరాజన్.. తగిన సమయంలో పార్టీ న్యాయం చేస్తుందని ఆయనకు హామీ ఇచ్చారు. ఆ సమయంలో ఆమెతోపాటుమంత్రి వివేక్ వెంకటస్వామి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా.. వివేక్ వెంకటస్వామికి, తనకు మంత్రి పదవి ఇస్తామంటూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన సంగతిని రాజగోపాల్‌రెడ్డి గుర్తు చేశారు. పార్టీ గెలుపుకోసం తాను ఎంతగానో కృషి చేశానని, లోక్‌సభ ఎన్నికల్లోనూ భువనగిరి సీటును గెలిపించుకొచ్చానని వివరించినట్లు సమాచారం. దీంతో.. ముగ్గురితోనే మంత్రివర్గ విస్తరణ ఎందుకు చేపట్టాల్సి వచ్చిందో మీనాక్షినటరాజన్ ఆయనకువివరించినట్లు తెలుస్తోంది. ఇక.. మహేశ్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ మలక్‌పేట తిరుమలాహిల్స్‌లోని మల్‌రెడ్డి రంగారెడ్డి నివాసానికి వెళ్లి ఆయనతో చర్చలు జరిపారు. గత ప్రభుత్వాల్లో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు మంత్రివర్గంలో సముచిత స్థానం ఉండేదని.. అలాంటిది ఈ ప్రభుత్వంలో అవకాశం ఇవ్వకపోవడంపై పార్టీ క్యాడర్‌కూడా కొంత అసంతృప్తిలో ఉందని.. మల్‌రెడ్డి వారికి వివరించే ప్రయత్నం చేశారు. వచ్చే స్థానిక సంస్థలు, జీహెచ్‌ఎంసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆ జిల్లాలవారికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని మల్‌రెడ్డి విజ్ఞప్తిచేశారు. దీనికి మహేశ్‌గౌడ్.. పార్టీ తగిన సమయంలో గుర్తింపును ఇస్తుందంటూ ఆయనకు హామీ ఇచ్చారు. ఆదివారం రాత్రి మీడియాతో మాట్లాడిన మల్‌రెడ్డి.. రాష్ట్రంలో సగం జనాభా ఉన్న హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు మంత్రి వర్గంలో చోటు కల్పించకుంటే పార్టీకి నష్టమనే విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు.

## ముగిసిన వేసవి సెలవులు

-మొదటిపేజీ తరువాయి

వాటర్ బాటిల్స్, లంచ్ బాక్స్‌లు, పెన్సిల్ బాక్స్‌లు ఇలా ఒక్కో ఐటెమ్ కోసం క్యూలో నిలబడే పరిస్థితి. కొన్ని స్టోర్ల వద్ద ప్రత్యేకంగా 'బ్యాక్ టు స్కూల్' ఆఫర్లు, కాంబో డీల్స్ అందించడంతో కొనుగోలుదారుల ఉత్సాహం మరింత పెరిగింది.

**కొత్త ఆశలు, పాత అలసటలు..**

చదువు అంటే కొత్త ఆవిష్కరణలకు నాంది. స్కూల్ అంటే కేవలం పుస్తకాలే కాదు – స్నేహితులు, ఆటలు, అసైన్‌మెంట్లు, టీచర్ల పనిష్మెంట్లు అన్నీ కలిపే ఒక ప్రత్యేక అనుభవం. కొంతమంది విద్యార్థులు 'ఈసారి నాకు ఫస్ట్ ర్యాంక్ రావాలనుకుంటున్నా' అనే ఉత్సాహంతో స్కూల్ బ్యాగ్ సిద్ధం చేస్తుంటే, మరికొందరు 'ఇంకా సెలవులు కావాలి' అనే భావనలో ఉన్నారు. తల్లిదండ్రులకైతే రోజువారి జీవనశైలిలో మరోసారి క్రమపద్ధతిలోకి రావాల్సిన అవసరం ఏర్పడింది.

**టైమ్ టేబుల్స్, టిఫిన్ బాక్స్‌లు..**

వేసవి సెలవుల్లో రాత్రివేళల ఫిలింలు, ఉదయపు ఆలస్యమైన నిద్రలు ఇప్పుడు మళ్లీ అలారం ధ్వనితో ముగిసిపోతున్నాయి. తల్లిదండ్రులు ఇప్పుడు మళ్లీ ఉదయం 6 గంటలకే లేచి టిఫిన్లు తయారు చేయాల్సి వస్తోంది. సిటీ ట్రాఫిక్ మళ్లీ స్కూల్ బస్సులతో రద్దీగా మారింది. వర్క్ ఫ్రం హోం చేస్తున్నవారైతే ట్రాఫిక్ టైంకు తగ్గట్టుగా తమ పని సమయాన్ని మార్చుకుంటున్నారు.

**మరో శిక్షణ ప్రయాణం..**

పిల్లల జీవితాల్లో పాఠశాలలు శారీరక, మానసిక అభివృద్ధికి ముఖ్యపాత్ర పోషిస్తాయి. సెలవుల్లో అనుచితమైన స్క్రీన్ టైమ్ తగ్గించుకొని, మళ్లీ పఠనంలో, ఆటల్లో భాగస్వామ్యం కావడం పిల్లల ఆరోగ్యానికి మంచిది. తల్లిదండ్రులు ఇప్పుడు ఆరోగ్యకరమైన ఆహారం, సమయపాలనపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

## కాల మే మారింది

విశాఖపట్నం

మే.. అంటే వేసవి.. వేసవి అంటే మే నెల ఠక్కున గుర్తుకొస్తాయి! అయితే.. తీవ్రమైన ఎండలు, వడగాడ్పులతో నిప్పుల కుంపటి వాతావరణం నెలకొనాల్సిన మే నెలలో.. ఈ ఏడాది విస్తారంగా వర్షాలు కురిశాయి. ఈశాన్య భారతంలో పలు రాష్ట్రాల్లో, పడమర తీరంలో ముంబైలో వరదలు ముంచెత్తాయి. ఉత్తరాదిలో ఏడు వెస్టర్న్ డిస్ట్రబెన్స్‌లు ప్రయాణించడం, వారం ముందుగానే నైరుతి రుతుపవనాలు దేశ భూభాగంలోకి ప్రవేశించడంతో మే నెలలో 126.7 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. ఇది దీర్ఘకాలిక సగటు కంటే 106 శాతం ఎక్కువ. ఈ విధంగా నమోదుకావడం గడచిన 124 సంవత్సరాల్లో (1901 నుంచి) ఇదే ప్రథమమని వాతావరణ శాఖ తెలిపింది. దేశంలో 36 వాతావరణ సబ్‌డివిజన్లకుగాను 25 సబ్‌డివిజన్లలో అత్యంత అధికం నుంచి అధిక వర్షపాతం, ఆరు సబ్ డివిజన్లలో సాధారణ వర్షపాతం నమోదైంది. ఈ మేరకు మే నెలకు సంబంధించి వర్షపాతం, ఉష్ణోగ్రతలపై బులెటిన్ విడుదల చేసింది. 50 ఏళ్ల దీర్ఘకాలిక సగటు ప్రకారం మే నెలలో 61.4మి.మీ.ల వర్షపాతం నమోదు కావాలి. ప్రాంతాలవారీగా చూస్తే దక్షిణ భారతంలో 199.7 మి.మీలు కురిసింది. ఇది 1901 తరువాత రెండో అత్య?ధికం.

**దేశవ్యాప్తంగా అతిభారీ వర్షపాతం!**

మరోవైపు రుతుపవనాలు ముందుగానే కేరళలో ప్రవేశించి పశ్చిమబెంగాల్, ఈశాన్య రాష్ట్రాల వరకు విస్తరించడంతో వర్షాలు ముంచెత్తాయి. మే నెల ప్రారంభం నుంచి దేశంలో అనేక ప్రాంతాల్లో ఉరుములు, పిడుగులతో కూడిన అకాల వర్షాలు కురవడంతో ఉష్ణోగ్రతలు తగ్గాయి. అనేకచోట్ల వడగాడ్పుల ప్రభావం లేదు.

# రాబోయే ఎన్నికల్లో ఆ రెండు రాష్ట్రాల్లోనూ ఎన్డీఏ ప్రభుత్వం

తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో 2026లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో ఆ రెండు రాష్ట్రాల్లోనూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం రోజు తమిళనాడులోని మదురైలో అమిత్‌షా పర్యటించారు. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బీజేపీ ఆఫీస్ బేరర్లతో ఏర్పాటు చేసిన 'కార్యకర్త సమ్మేళన్'లో ఆయన ప్రసంగించారు. మధురైను మార్పునకు ప్రతీకగా నిలిచే నగరంగా అమిత్‌షా అభివర్ణించారు. తమిళనాడులోని అధికార పీఠం నుంచి డీఎంకేను గద్దె దించడానికి బీజేపీ 'కార్యకర్త సమ్మేళన్'తో నాంది పడుతుందని ఆయన వ్యాఖ్యానించారు. 2026లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ – అన్నా డీఎంకే కలిసి ఎన్డీఏ ప్రభుత్వాన్ని తమిళనాడులో ఏర్పాటు చేస్తాయని కేంద్ర హోంమంత్రి విశ్వాసం వెలిబుచ్చారు. డీఎంకే సర్కారు పాలనలో 100 శాతం ఫెయిలైందని, దాన్ని ప్రజలు ఓడించడం ఖాయమన్నారు. 2026లో పశ్చిమ బెంగాల్‌లోనూ ఎన్డీఏ సర్కారే ఏర్పడుతుందని అమిత్‌షా అన్నారు.

**'టాస్మాక్' లో భారీ స్కాం**

"తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ (టాస్మాక్)లో భారీ స్కాం జరిగింది. కనీసం ఈ స్కాం విలువతో సమానమైన నిధులనైనా ఖర్చు చేసి రాష్ట్రంలోని ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో 2 క్లాస్‌రూంలను నిర్మించి ఉండాల్సింది" అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విమర్శించారు. డీఎంకే అవినీతిమయ పాలన వల్ల రాష్ట్రంలోని పేదలు, మహిళలు, పిల్లల జీవితాలు ప్రతికూలంగా ప్రభావితం అయ్యాయన్నారు. స్టాలిన్ సర్కారును గద్దె దింపి తీరుతామనే ప్రతిజ్ఞను తీసుకోవాలని రాష్ట్ర బీజేపీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. 2021 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఎన్నింటిని నెరవేర్చారో చెప్పాలని



సీఎం స్టాలిన్‌ను అమిత్‌షా ప్రశ్నించారు. గత పదేళ్లలో తమిళనాడుకు కేంద్ర సర్కారు రూ.6.80 లక్షల కోట్లు ఇచ్చినప్పటికీ, రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందని సీఎం స్టాలిన్ అడుగుతుండటం విడ్డూరంగా ఉందన్నారు.

**మీనాక్షి ఆలయంలో అమిత్‌షా పూజలు**

అంతకంటే ముందు అమిత్‌షా అధ్యక్షతన బీజేపీ తమిళనాడు రాష్ట్ర కోర్ కమిటీ సమావేశం జరిగింది. మధురైలోని ప్రఖ్యాత మీనాక్షి ఆలయంలో అమిత్‌షా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారం క్రితమే డీఎంకే పార్టీ జనరల్ కౌన్సిల్ మీటింగ్ జరిగింది. ఆ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం, బీజేపీకి వ్యతిరేకంగా డీఎంకే పలు తీర్మానాలు చేసింది. ఈనేపథ్యంలో ఆదివారం రోజు తమిళనాడులో అమిత్‌షా పర్యటించడం, బీజేపీ ఆఫీస్ బేరర్లలో ఉత్తేజం నింపేలా ప్రసంగించడం రాజకీయ ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఈ ఏడాది ఏప్రిల్ నెలలోనూ తమిళనాడులో కేంద్ర హోంమంత్రి పర్యటించారు. బీజేపీ– అన్నా డీఎంకే మధ్య మరోసారి పొత్తు కుదిరిందని అప్పట్లో ఆయన ప్రకటించారు.

**బీజేపీ - అన్నా డీఎంకేలది సరైన జోడీ : నైనార్ నాగేంద్రన్, తమిళనాడు బీజేపీ చీఫ్**

మధురైలో జరిగిన బీజేపీ 'కార్యకర్త సమ్మేళన్'లో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ మాట్లాడుతూ డీఎంకేపై ధ్వజమెత్తారు. డీఎంకే పాలనా వైఫల్యం వల్లే తమిళనాడులో శాంతిభద్రతలు గాడితప్పాయన్నారు. పశ్చిమ కొంగు ప్రాంతం పరిధిలోని పలు గ్రామాల్లో వృద్ధుల టార్గెటెడ్ హత్యలను పోలీసులు ఆపలేకపోతున్నారని ఆయన ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో అన్నా డీఎంకేతో కలిసికట్టుగా ముందుకు సాగేందుకు నిబద్ధత, అంకితభావాలతో సమాయత్తం కావాలని బీజేపీ శ్రేణులకు నైనార్ నాగేంద్రన్ పిలుపునిచ్చారు. బీజేపీ – అన్నా డీఎంకే పార్టీలది రాజకీయంగా సరైన జోడీ అని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్డీఏ కూటమి నుంచి వీలైనంత ఎక్కువ మందిని ఎమ్మెల్యేలుగా గెలిపించుకోవడమే తన లక్ష్యమని నాగేంద్రన్ వెల్లడించారు. "కేంద్ర హోంమంత్రి అమిత్‌షా భారతదేశపు ఉక్కు మనిషి. ఆయన మరో సర్దార్ వల్లభాయ్ పటేల్ లాంటివారు" అని నైనార్ నాగేంద్రన్ కొనియాడారు.

**ఏకైక సంకల్పంతో ముందుకు సాగండి అన్నామలై**

అధికార డీఎంకేను గద్దె దింపాలనే ఏకైక సంకల్పంతో ముందుకు సాగాలని బీజేపీ శ్రేణులను తమిళనాడు బీజేపీ ముఖ్య నేత కె.అన్నామలై కోరారు. ఈ సంకల్పం సిద్ధించే వరకు అలుపెరగకుండా పోరాడాలన్నారు.

# మాగంటికి కన్నీటి వీడ్కోలు

-**మొదటిపేజీ తరువాయి**

భార్య శైలిమ, తనయుడు హిమాన్షు, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, పలువురు పార్టీ నేతలు, అభిమానులు ఆస్పత్రికి చేరుకున్నారు. మాగంటి భౌతికకాయాన్ని ప్రత్యేక వాహనంలో మాదాపూర్ వసంత హైట్స్‌లోని స్వగృహానికి తీసుకెళ్లారు. మాగంటి గోపీనాథ్ చివరి చూపుకోసం నేతలు, ప్రముఖులు, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి తరలివచ్చారు. మాగంటి భౌతికకాయానికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి చైర్మన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి, పొంగులేటి, పొన్నం, తుమ్మల, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, సినీనటుడు మాగంటి మురళీమోహన్, ఏపీ మంత్రి నారా లోకేశ్, ఆయన సతీమణి నారా బ్రాహ్మణితోపాటు బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నేతలు నివాళులు అర్పించారు. నేతలు, అభిమానులు సందర్శన అనంతరం ఆదివారం సాయంత్రం గోపీనాథ్ అంతిమయాత్ర మొదలైంది. మాదాపూర్‌లో నివాసం నుంచి ప్రారంభమైన మాగంటి అంతిమయాత్ర మహాప్రస్థానం వరకు సాగింది. అక్కడ ప్రభుత్వ లాంఛనాలతో మాగంటి అంత్యక్రియలు జరిగాయి. చితికి గోపీనాథ్ కుమారుడు వాత్సల్యనాథ్ నిప్పంటించారు.

**కన్నీటి పర్యంతమైన కేసీఆర్**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఉదయం 11.30 గంటల సమయంలో మాగంటి నివాసానికి చేరుకుని భౌతికకాయం వద్ద నివాళి అర్పించారు. ఈ సమయంలో కేసీఆర్ భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. మాగంటి కుమారుడు వాత్సల్యనాథ్‌ను దగ్గరికి తీసుకొని ఓదార్చారు. తర్వాత ఇంటి లోపలికి వెళ్లి మాగంటి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాగంటి ఎంతో కష్టపడి ఎదిగారని, సౌమ్యుడిగా, ప్రజానేతగా పేరుపొందారని, ఆయన మరణం తీరని లోటని కేసీఆర్ పేర్కొన్నారు.

**అన్నీ తామై వ్యవహరించిన కేటీఆర్, హరీశ్.**

మాగంటి ఆస్పత్రిలో ఉన్నప్పటి నుంచి అంత్యక్రియల వరకు అన్నింటినీ కేటీఆర్, హరీశ్‌రావు దగ్గరుండి పర్యవేక్షించారు. అంతిమయాత్రలో మాగంటి పాడెను మోశారు. మాగంటి గోపీనాథ్, కేటీఆర్‌ల మధ్య రాజకీయపరంగానే కాకుండా కుటుంబ స్నేహబంధం కూడా ఉంది. కేటీఆర్ కుమారుడు హిమాన్షు, మాగంటి కుమారుడు వాత్సల్యనాథ్ ఇద్దరు హైదరాబాద్‌లో కలిసి చదువుకున్నారు. మంచి స్నేహితులు కూడా. హిమాన్షు తరచూ మాగంటి నివాసానికి వచ్చేవారు. మాగంటి బీఆర్ఎసలో చేరాక ఇరు కుటుంబాల మధ్య స్నేహ బంధం ఏర్పడింది. ఈ క్రమంలోనే మాగంటి ఆస్పత్రిలో ఉన్న సమయంలో ఆయన కుటుంబానికి కేటీఆర్ కుటుంబ సభ్యులు అండగా నిలిచారు. కేటీఆర్ సతీమణి శైలిమ మాగంటి కుటుంబ సభ్యులతోపాటు ఉండి ధైర్యం చెప్పారు. కేటీఆర్ విదేశీ పర్యటన కుదించుకుని తిరిగివచ్చారు. హిమాన్షు కూడా స్నేహితుడికి అండగా నిలిచేందుకు అమెరికా నుంచి వచ్చారు. ఆస్పత్రి నుంచి అంత్యక్రియలు పూర్తయ్యేవరకు వాత్సల్యనాథ్ వెంటే ఉన్నారు. కాగా, మాగంటి మృతి బాధాకరమని, బీఆర్ఎసకు తీరని లోటు అని కేటీఆర్ పేర్కొన్నారు. అంచెలంచెలుగా రాజకీయాల్లో ఎదిగిన మాగంటి జీవితం ఆదర్శనీయమని హరీశ్‌రావు చెప్పారు.

**గవర్నర్, రేవంత్, ప్రముఖుల నివాళి**

మాగంటి మృతిపట్ల గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. మాగంటి గోపీనాథ్ మృతి బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మాగంటి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాగంటి రాజకీయ ప్రస్థానం టీడీపీతో ప్రారంభమైందని ఏపీ సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి దిగ్భ్రాంతి కలిగించిందని పేర్కొన్నారు. మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, ఏపీ మంత్రి నారా లోకేశ్ తదితర ప్రముఖులు మాగంటి మృతిపట్ల సంతాపం తెలిపారు. కాగా, మాగంటి గోపీనాథ్ మృతి తనకు వ్యక్తిగతంగా తీరని లోటు అని ఏపీ మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ చెప్పారు. ఆయన మాగంటి భౌతికకాయం వద్ద నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**బుల్లెట్ ర్యాలీతో ఆకట్టుకుని**

ఎన్టీఆర్ టీడీపీని స్థాపించిన 1983లోనే మాగంటి ఆ పార్టీలో చేరారు. క్రమంగా ఎన్టీఆర్ వ్యక్తిగత బృందంలో సభ్యుడిగా మారారు. 1984లో రాజకీయ సంక్షోభంతో ఎన్టీఆర్ సీఎం పదవి కోల్పోయిన సమయంలో, 1985 ఎన్నికల్లో భారీ విజయం సాధించి తిరిగి సీఎంగా పదవి చేపట్టినప్పుడు.. మాగంటి తీసిన బుల్లెట్ బైకుల ర్యాలీ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ప్రచారంలో భాగంగా ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు కూడా మాగంటి తన బృందంతో కలిసి పాల్గొన్నట్టు టీడీపీ నేతలు చెబుతుంటారు. ఉత్తరప్రదేశ్‌లో అప్పటి ప్రధాని వీపీ సింగ్ ఆధ్వర్యంలో జరిగిన సభకు ఎన్టీఆర్ వాహనం ముందు బుల్లెట్ బైకులతో ర్యాలీగా వెళ్లడం అందరి దృష్టిని ఆకర్షించింది. అప్పటి తమిళనాడు సీఎం రాంచంద్రన్ తన వద్దకు మాగంటిని పిలిపించుకుని బుల్లెట్ ర్యాలీ చేసి చూపించాలని కోరారు. ఆ ర్యాలీ చూసి అభినందించారు.

**ఎన్టీఆర్ అస్థికలను మోసి..**

ఎన్టీఆర్ మరణం మాగంటిని తీవ్రంగా కలచివేసింది. నాడు అంతిమ సంస్కారాలు పూర్తయ్యాక ఎన్టీఆర్ అస్థికలు ఉన్న కుండను బంజారాహిల్స్ ఇంట్లో భద్రపరిచారు. ఆ కుండను మాగంటి గోపీనాథ్ స్వయంగా నెత్తిన పెట్టుకొని బయటికి తీసుకువచ్చి ఊరేగింపుగా వాహనంలో పెట్టారు. ఎన్టీఆర్ అస్తికలు ముట్టుకునే అవకాశం దక్కడం తాను ఎప్పటికీ మరవలేనని మాగంటి చెప్పేవారు. ఆ సమయంలో తీసిన ఫొటోలను ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ స్మరించుకునేవారు.

# రాహుల్ 'ఫిక్సింగ్' వ్యాసానికి సీఎం ఫడ్నవీస్ కౌంటర్ ఆర్టికల్

**ముంబై**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో(2024)మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని ఆరోపిస్తూ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒక ప్రముఖ పత్రికలో వ్యాసం రాశారు. దీనిపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందిస్తూ, రాహుల్ ఆర్టికల్‌కు కౌంటర్‌గా మరో పత్రికలో వ్యాసం రాశారు. కాంగ్రెస్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)లోని శరద్ పవార్ వర్గం, శివసేనలోని ఉద్ధవ్ థాకరే వర్గాల కూటమి ఊహించని ఓటమిని చవిచూసిందని పేర్కొంటూ, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ విధానాన్ని రాహుల్ గాంధీ తప్పుపట్టారు. దీనిపై 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్'లో వ్యాసం రాశారు. దీనికి కౌంటర్‌గా సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ రాసిన వ్యాసం నేడు(ఆదివారం)ఒక మరాఠీ దినపత్రికలో ప్రచురితమయ్యింది. దానిలో ఫడ్నవీస్ కాంగ్రెస్‌ను



ప్రజలు తిరస్కరించారని, అందుకే వారు ఇప్పుడు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం)లను తప్పుబడుతూ, ప్రజాస్వామ్య ప్రతిష్టను దిగజారుస్తున్నారని ఆరోపించారు. మహారాష్ట్రలో జరిగే ప్రతి ఎన్నికల్లోనూ ఈవీఎంలపై ప్రశ్నలు లేవనెత్తడం ప్రతిపక్ష పార్టీలకు అలవాటుగా మారిందన్నారు. రాహుల్ గాంధీ వైఫల్యాన్ని అంగీకరించలేని నేత అని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన ఎన్నికల్లో వినియోగించిన ఈవీఎంలు సరైనవేనా? అంటూ ఫడ్నవీస్ ప్రశ్నించారు. కాంగ్రెస్, ఎన్సీపీలోని శరద్ పవార్ వర్గం, ఉద్ధవ్ థాకరే శివసేనల మహా వికాస్ అఘాడి కూటమి నవంబర్ 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోని 288 అసెంబ్లీ స్థానాల్లో 46 స్థానాలను మాత్రమే గెలుచుకుంది. అప్పటి మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ, బీజేపీల మహాయుతి కూటమి 235 సీట్లను గెలుచుకుంది. బీజేపీ ఒంటరిగా 132 సీట్లను గెలుచుకుంది. ఇది రాష్ట్ర చరిత్రలో రికార్డుగా నిలిచింది.

## హైదరాబాద్‌క ప్రభాకర్‌రావు

-**మొదటిపేజీ తరువాయి**

అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. పాస్‌పోర్టు పునరుద్ధరణ జరిగిన మూడ్రోజుల్లో ప్రభాకర్‌రావు సిట్ విచారణకు హాజరవ్వాలని సూచించింది. దాంతో.. అమెరికాలోని రాయబార కార్యాలయం వన్‌టైమ్ ఎంట్రీ పాస్‌పోర్టును ప్రభాకర్‌రావుకు అందజేసింది. శనివారం నుంచి అమెరికా నుంచి ఎమిరేట్స్ విమానంలో ప్రయాణమైన ప్రభాకర్‌రావు.. దుబాయ్‌కి, అక్కడి నుంచి ఆదివారం రాత్రి 8.30 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయన ఇమిగ్రేషన్ ప్రక్రియ పూర్తవ్వడానికి దాదాపు మూడున్నర గంటల సమయం పట్టినట్లు తెలిసింది. ఆ వెంటనే సిట్ అధికారులు ప్రభాకర్‌రావును బయటకు తీసుకువచ్చారు. సిట్ కార్యాలయాన్ని రెండు వారాల క్రితం పశ్చిమ మండలం డీసీపీ కార్యాలయానికి మార్చారు. అయితే.. ప్రభాకర్‌రావు విచారణ నేపథ్యంలో జూబీహిల్స్ ఠాణాలోని రెండో అంతస్తులో విచారణకు ఏర్పాట్లు చేశారు. సిట్ కార్యాలయం వద్ద మీడియా హడావుడి ఉండే అవకాశాలుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. దర్యాప్తు అధికారులు విచారణను వీడియో రికార్డింగ్ చేయనున్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు ప్రభాకర్‌రావు సిట్ విచారణకు హాజరవ్వనున్నట్లు తెలిసింది. సిట్ అధికారులు ఇప్పటికే ప్రశ్నావళిని సిద్ధం చేశారని సమాచారం. ఇప్పటి వరకు ఈ కేసులో అరెస్టయిన పోలీసు అధికారులు టాస్క్‌ఫోర్స్ మాజీ ఓఎస్డీ రాధాకిషన్‌రావు, మాజీ అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న, మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావులు విచారణలో "ప్రభాకర్‌రావు చెబితేనే చేశాం" అంటూ వాంగ్మూలమిచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభాకర్‌రావు వాంగ్మూలం కీలకంగా మారింది. "ఫోన్ ట్యాపింగ్ అధికారికంగా జరిగిందా? ఎవరెవరి అనుమతులతో ట్యాపింగ్ చేశారు? ఒకవేళ అనధికారికమైతే.. ఎవరి ఆదేశాలను పాటించారు?" అనే కోణంలోనే విచారణ జరగనున్నట్లు తెలుస్తోంది. కాగా, ప్రభాకర్‌రావు శంషాబాద్ విమానాశ్రయానికి రాగానే.. ఓ కస్టమ్స్ అధికారి స్వాగతం పలికారు. దీనిపై పోలీసులు సీరియస్ అయ్యారు. ఈ ఘటనపై కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్ విభాగానికి ఫిర్యాదు చేసేందుకు నగర పోలీసులు సిద్ధమయ్యారు. ఓ నిందితుడికి విధుల్లో ఉన్న అధికారి స్వాగతం పలకడం చట్ట విరుద్ధమని నగర పోలీసులు చెబుతున్నారు.

## మహిళల అభివృద్ధే లక్ష్యంగా పనిచేశాం

**దిల్లీ**

మహిళల అభివృద్ధి కోసం ఎన్డీఏ సర్కార్ చేపట్టిన పథకాలు, కార్యక్రమాలను ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి గుర్తు చేశారు. మహిళల నేతృత్వంలో సాధించిన విజయాలను ప్రస్తావించారు. కేంద్రంలో వరుసగా మూడోసారి మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పాటై రేపటికి ఏడాది పూర్తి కావొస్తోంది. ఈ నేపథ్యంలోనే 11 ఏళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం సాధించిన విజయాలను ఆయన 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. "విద్యా, క్రీడలు, స్టార్టప్, సైన్స్ ఇలా అన్ని రంగాల్లో మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారు. అంతర్జాతీయ వేదికలపైనా మన దేశ కీర్తిని పెంచుతున్నారు. అనేక మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ఎన్డీఏ సర్కార్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. స్వచ్ఛ భారత్ ద్వారా వారి గౌరవాన్ని కాపాడడం నుంచి జన్‌ధన్ ఖాతాలతో వారిని ఆర్థికంగా బలోపేతం చేసేంత వరకు ఎన్నో పథకాలు అమలు చేశాం. పేద మహిళల ఆరోగ్యం దృష్ట్యా 'ఉజ్వల్ యోజన' పథకం కింద గ్యాస్ సిలిండర్లు అందించాం. 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన'తో పేదలకు ఉచితంగా ఇళ్లు నిర్మించి ఇచ్చాం. ప్రతి ఆడబిడ్డను రక్షించేందుకు, వారు ఉన్నతంగా ఎదిగేందుకు 'బేటీ బచావో, బేటీ పడావో'ను అమలు చేశాం. పేదలు, రైతులు, యువత కోసం ఎన్డీఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని మీరంతా చూశారు. మహిళా సాధికారతే లక్ష్యంగా 11 ఏళ్లుగా కృషి చేస్తున్నాం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## దేశంలో కోవిడ్ కలకలం

**ఢిల్లీ**



భారత్‌లో రోజురోజుకూ కోవిడ్–19 యాక్టివ్ కేసులు పెరగడం ఆందోళన రేకెత్తిస్తోంది. దేశంలో కొత్తగా 1,131 కోవిడ్ కేసులు నమోదయ్యాయి. దీంతో కేసుల సంఖ్య ఆరు వేలు దాటింది. దేశంలో ఆదివారం ఉదయం 8 గంటల నాటికి కోవిడ్–19 యాక్టివ్ కేసుల సంఖ్య 6,133కి చేరుకుందని ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కోవిడ్‌తో దక్షిణాది రాష్ట్రాల్లో ఆరుగురు మృతి చెందారు. కేరళలో ముగ్గురు, కర్ణాటకలో ఇద్దరు, తమిళనాడులో ఒకరు మృతి చెందారు. కేరళలో 1950, గుజరాత్‌లో 822, బెంగాల్‌లో 693, మహారాష్ట్రలో 595, కర్ణాటకలో 366, ఏపీలో 86, తెలంగాణలో 10 యాక్టివ్ కేసులు ఉన్నాయి. కోవిడ్ మృతుల సంఖ్య కూడా పెరగడంతో మరో 'కరోనా వేవ్'ముంచెత్తుతుందా అన్న భయాలు సైతం వివిధ వర్గాల ప్రజల్లో నెలకొన్నాయి. కేరళలో అత్యధిక పాజిటివ్ కేసులు నమోదు కాగా, ఢిల్లీ, మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమబెంగాల్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, రాజస్తాన్ తర్వాతి స్థానాల్లో నిలుస్తున్నాయి. కేరళలో శనివారం నాటికి (గత 24 గంటల్లో) 192, గుజరాత్‌లో 107, పశ్చిమబెంగాల్‌లో 58, కర్ణాటకలో 15, ఆంధ్రప్రదేశ్‌లో 12 కొత్త యాక్టివ్ కేసులు వెలుగు చూశాయి. అదేవిధంగా ఇతర రాష్ట్రాల్లోనూ యాక్టివ్ కేసులు పెరుగుతున్నాయి. ప్రస్తుతం కేసుల వ్యాప్తికి కారణమైన ఒమిక్రాన్ సబ్‌వేరియెంట్లు, లీనియేజ్‌లు ఎగువ శ్వాసకోశ వ్యవస్థ (అప్పర్ రెస్పిరేటరీ) పైనే ప్రభావం చూపుతున్నందున పెద్దగా భయపడాల్సిన పనిలేదని వైద్య నిపుణులు అంటున్నారు.


## ముదురుతున్న తొక్కిసలాట వివాదం

**బెంగళూరు**

చిన్నస్వామి స్టేడియం వద్ద జూన్ 4న జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతిచెందిన ఘటనపై కర్ణాటక ప్రభుత్వం పలు సస్పెన్షన్లు, సీఐడీ దర్యాప్తునకు ఆదేశించినప్పటికీ నిరసనల దాడి తగ్గుముఖం పట్టడం లేదు. కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యేలు, పార్లమెంటు సభ్యులు విధాన సౌధలోని మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట ఆదివారం నిరసనలు తెలిపారు. సీఎం, డిప్యూటీ సీఎం రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేసారు. ఇదే సమయంలో, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై గవర్నర్ గిరీష్ కుమార్‌కు బెంగళూరు నివాసి ఒకరు ఫిర్యాదు చేసారు. సీఎం నిర్లక్ష్యంతోనే తొక్కిసలాట చోటుచేసుకుని 11 మంది మృతికి దారితీసిందని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. బెంగళూరులోని కొట్టిగేపల్య నివాసి అయిన గిరిష్ కుమార్ ఈ ఫిర్యాదు చేశారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఐపీల్ విజయోత్సవంలో పాల్గొనాలంటూ ముఖ్యమంత్రి ప్రజలను వ్యక్తిగతంగా ఆహ్వానించారని, తగినంత భద్రతా చర్యలు తీసుకోకుండానే ఆయన ప్రజలను ఆహ్వానించారని ఫిర్యాదుదారు ఆరోపించారు. ఆర్సీబీ వంటి ప్రైవేట్ క్రికెట్ ఫ్రాంచైస్ కోసం గ్రాండ్ రెసెప్షన్‌కు ఆతిథ్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని గిరీష్ కుమార్ ప్రశ్నించారు. ఐపీఎల్ అనేది కమర్షియల్ వెంచర్ అని, ఇందులో నేషనల్ ప్రైడ్ కంటే లాభాల ఉద్దేశమే ఉంటుందని పేర్కొన్నారు. క్రీడాకారులను ఫ్రాంచైస్‌లు కొనుగోలు చేసి డబ్బులు కోసం ఆటలు నిర్వహిస్తుంటాయని, దేశం కోసమో, రాష్ట్రం కోసమో కాదన్నారు. ఇలాంటి సెలబ్రేషన్లను నేషనల్ హీరోలైన సైనికులకో, ఒలంపిక్ అథ్లెట్ల కోసమో చేసే సెలబ్రేషన్స్‌తో పోల్చకూడదన్నారు. ఆర్సీబీ టీమ్‌కు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయంలో స్వాగతం పలకాల్సిన అవసరం కూడా లేదని ఆయన అన్నారు. పౌరులను కాపాడే బాధ్యతలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, ఇందుకు బాధ్యులను గుర్తించాలని ఆ ఫిర్యాదులో గిరీష్ కుమార్ కోరారు.

# కులగణన ఎలా జరగాలి

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కులగణన నిర్ణయం వెనుకబడిన కులాలకు సామాజిక న్యాయాన్ని అందించడంలో ఒక నూతన అధ్యాయాన్ని సృష్టించనుంది. 2011లో జనగణనలో కులగణన చేస్తామని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా ప్రకటించి, మరుసటి రోజే మళ్లీ అలా చేయబోమని, ప్రత్యేకించి సామాజిక, ఆర్థిక, కులగణన చేస్తామనీ చెప్పి, ఆ సోషల్ ఎకానమిక్ క్యాస్ట్ సెన్సెస్ రిపోర్టు కూడా బయటపెట్టలేదు. తర్వాత ఆ సెన్సెస్‌లో తప్పులున్నాయని చేతులు దులుపుకుని, రిపోర్ట్‌ను బుట్టదాఖలు చేసింది. అలా ఐదువేల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయ్యింది. ఈసారైనా కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణనను చిత్తశుద్ధితో చేయాలి. గత అనుభవాల దృష్ట్యా కులగణనను పారదర్శకంగా, నిజాయితీతో జరపాలి. ఈ దిశగా పలు పద్ధతులను పాటించాల్సిన అవసరం ఉంది. 1) కుల గణన సెన్సెస్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలోనే జరగాలి. గతంలో కాంగ్రెస్ సోషియో, ఎకానమిక్ కులగణన చేసినప్పుడు గ్రామీణ ప్రాంతంలో రూరల్ డెవలప్‌మెంట్ శాఖ, పట్టణ ప్రాంతంలో అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ వారు దాన్ని చేపట్టారు. వీరికి ఆ వృత్తి నైపుణ్యం లేక ఆ సెన్సెస్ తప్పుల తడకగా మారింది. సెన్సెస్ డిపార్ట్‌మెంట్‌లో శిక్షణ పొందిన అధికారుల ద్వారా జరిగితేనే ఈ ప్రక్రియకు ఒక విశ్వసనీయత ఏర్పడుతుంది. 2) కులగణన జనగణనలో అంతర్భాగం కావాలి. దీని కొరకు సెపరేట్ ఫారం ఉండకూడదు. ఉంటే కొత్త సమస్యలు పుట్టుకొస్తాయి. 3) ఈ సెన్సెస్‌లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల లెక్కలు మాత్రమే గాక, అన్ని కులాల లెక్కలు తీయాలి. అదే విధంగా ముస్లింలలో, క్రిస్టియన్స్‌లో ఉన్న కులాల లెక్కలు కూడా గణించాలి. 4) ప్రతి కులానికి ఒక కోడ్ నంబర్ ఇవ్వాలి. లేదంటే అనేక కులాలు పుట్టుకు వచ్చి డాటా స్వచ్ఛత దెబ్బ తింటుంది. ఉదాహరణకు ఒకే కులాన్ని ఒకే రాష్ట్రంలో ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో పేరుతో పిలుస్తారు. ఉదాహరణకు చాకలి వారిని కొన్ని ప్రాంతాల్లో రజక అంటారు, కొన్ని ప్రాంతాల్లో ధోబి అంటారు. వీరందరినీ ఒకే కోడ్ నంబర్‌లోకి తీసుకొచ్చినట్టయితే కులాల లెక్కలు సరిగ్గా వస్తాయి. అలాగే ఓసీ కులాలకు కూడా కోడ్ నంబర్ ఇవ్వాలి. రాష్ట్రాలవారీ కులాల లిస్టులను తయారుచేసి వాటికి కోడ్ నెంబర్ ఇచ్చి పేపర్ ప్రకటనలు ఇవ్వాలి. ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించిన తర్వాత తుది లిస్టును ప్రకటించాలి. ముస్లిం, క్రిస్టియన్ మతాలలోని కులాల క్రోడీకరణ జరగాలి. 5) ప్రస్తుతమున్న సెన్సెస్ ఫారంలో కాలం నెంబర్ 8లో కులాల వివరాలు తెలియపరచవలసి ఉంటుంది. కాలం నెంబర్ 8లో ఎస్సీ అయితే ఎస్సీ అని టిక్ చేసి కింద 8%ూ%లో ఏ కులమో తెలియచేయాలి. అదేవిధంగా ఎస్టీ అయితే ఎస్టీ అని టిక్ చేసి క్రింద 8%దీ%లో తెగ వివరాలు చెప్పాలి. ఇక్కడ




బీసీ లేదా ఓబీసీ అనే కాలమ్ సృష్టించాలి. దాని కింద బీసీ, ఓబీసీ అనే కాలమ్స్ ఉండాలి. ఎందుకంటే, ఉదాహరణకు తెలంగాణలో 134 కులాలు బీసీ లిస్టులో ఉన్నాయి. కాని కేంద్ర ఓబీసీ లిస్టులో 86 కులాలు మాత్రమే ఉన్నాయి. మరి అక్కడ వ్యక్తి ఏ విధంగా సమాధానం ఇవ్వాలి అన్న ప్రశ్న ఉద్భవిస్తుంది. రాజ్యాంగ రీత్యా ఆర్టికల్ 342%ూ%1 ప్రకారం కేంద్రం తన స్వంత ఓబీసీ లిస్ట్‌ను కలిగి ఉండవచ్చును. అదేవిధంగా రాష్ట్రాలు ఆర్టికల్ 342%ూ%3 ప్రకారం తమ స్వంత లిస్ట్ కలిగి వుండవచ్చు. అందువలన ఈ రెండు కాలమ్స్ ఉండటం శ్రేయస్కరం. అయితే మొదట ఈ లిస్టులు పత్రికలలో ప్రకటించాలి. అలాగే ఓసీ కాలమ్ కూడా సృష్టించాలి. అక్కడ కూడా కింద కులాల లిస్ట్ కోడ్ నంబర్లతో ఉండాలి. ముస్లిం, క్రిస్టియన్ ఇతర మతాలకు కూడా కాలమ్స్ సృష్టించాలి. వారి కులాలను కూడా క్రోడీకరించి కోడ్ నంబర్స్ ఇవ్వాలి. 6) ప్రస్తుత సెన్సెస్ ఫార్మేట్‌లో 29 కాలమ్స్ మాత్రమే ఉన్నాయి. ఇందులో ఆర్థికపరమైన డాటా పెద్దగా సేకరించడం లేదు. కేవలం కుల డాటా సేకరించి భూమి, ఆర్థిక వివరాల డాటా సేకరించకపోతే బీసీల సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనం తేటతెల్లం కాదు. కాబట్టి సెన్సెస్ కాలమ్స్ కొన్ని పెంచాలి. అదేవిధంగా ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఓటర్ ఐడి కార్డ్స్ సమాచారాన్ని కూడా సేకరించాలి. 7) ఈ సెన్సెస్‌ను జాతీయ జనాభా రిజిస్టర్‌కు లింక్ చేయకుండా ఉంటే మంచిది. లేనట్టయితే అనవసర రాజకీయాలకు దారితీసి డాటా సమగ్రత దెబ్బతినే అవకాశం ఉంది. 8) సెన్సెస్‌లో డాటా సేకరణ డిజిటల్‌గాను, మాన్యువల్‌గాను కూడా జరగాలి. కొండ ప్రాంతాలలో సెల్ ఫోన్ సిగ్నల్స్ తక్కువ కాబట్టి మాన్యువల్ సెన్సెస్ ఉపయుక్తం. 9) సేకరించిన సమాచారం గోప్యంగా ఉంచాలి. అది వ్యక్తి ప్రైవసీకి భంగం కలగకుండా భద్రపరచాలి. 10) సెన్సెస్ ఆఫ్ ఇండియా ఆక్ట్ 1948 ద్వారా సెన్సెస్ జరుగుతుంది. ఇప్పుడు అన్ని మతాలలోని కులాల జనగణన జరుగుతుంది కాబట్టి ఆ సెన్సెస్ చట్టాన్ని కూడా అవసరమైన మేరకు సవరించాలి. అదేవిధంగా ఒక స్వతంత్ర సెన్సెస్ కమిషన్ వేసి ప్రజాభిప్రాయం ద్వారా ఫార్మేట్స్‌ను రూపొందించి చట్టంలో కావాల్సిన మార్పులు చేర్పులు చేసి ఈ కులగణనను చేయాలి. 11) భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చేపట్టే అన్ని సర్వేలలో కూడా ఓబీసీ కాలమ్స్ చేర్చి వివరాలు సేకరించాలి. 12) కేంద్ర ప్రభుత్వం కులగణన షెడ్యూల్‌కు ఎంతోముందునుంచే తగు ప్రచారాన్ని కల్పించాలి, ప్రజలను సమాయత్త పరచాలి. కులం అనేది భారతదేశంలో ఒక వాస్తవికత. కులం ఎక్కడ ఉందో అక్కడ వివక్ష కూడా ఉంటుంది. అందుకే ఈ కులగణన ఒక రోగ నిర్ధారణ పరికరం. రోగం సరిగా తేలితే అప్పుడు చికిత్స సులభం. కాబట్టి ఈ ప్రక్రియ మొత్తం పారదర్శక విధానాలతో జరగాలి. భారతదేశం అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించినా, మానవ అభివృద్ధి సూచీలో 130వ ర్యాంకులోనే మిగిలిపోయింది. ఈ కులగణన ద్వారా సామాజిక, ఆర్థిక, అవసరమైతే రాజకీయ అంశాలను లెక్కించి రాబోయే కాలంలో తగు విధాన నిర్ణయాలు, ప్రణాళికలు రచించి మానవాభివృద్ధి సూచికలలో, ముఖ్యంగా విద్యా ఆరోగ్యాలలో మన స్థానాన్ని మెరుగుపరుచుకోవచ్చు.


# పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు

పట్టుగొమ్మలు'పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు' అని మహాత్మాగాంధీ అన్నారు. పల్లెలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి సాధ్యం. అక్షరాస్యత, పరిశుభ్రత, స్వచ్ఛత, మద్యానికి దూరంగా ఉండటం, మౌలిక వసతులు కల్పన ద్వారా గ్రామాలు త్వరగా అభివృద్ధి సాధిస్తాయి. ఈ గ్రామానికి మూడు వైపుల నుంచి రెండు లైన్ల రోడ్లు, రోడ్లకిరువైపులా చెట్లతో గ్రామంలోకి స్వాగతం పలుకుతున్నట్టుగా ఉంటుంది.

గత ఎనిమిదేండ్లుగా నా పరిశోధనలో ఈ గ్రామం అన్నిరంగాల్లో స్వయం సమృద్ధి సాధించి మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నది. ఈ గ్రామం మత సామరస్యానికి పుట్టినిల్లు. ఈ గ్రామ జనాభా సుమారు 5,000, ఓటర్ల సంఖ్య సరిగ్గా 2400. సామాజిక వర్గాల వారీగా కుటుంబాలు ఎస్టీ: 5, ఎస్సీ: 230, బీసీ: 630, ఓసీ: 65, ముస్లిం మైనారిటీ: 40. ఈ గ్రామ రెవెన్యూ రికార్డుల ప్రకారం భూమి విస్తీర్ణం 4,192 ఎకరాలు. ఈ గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 3,300 ఎకరాల భూమి ఉన్నది. ఒక కుమ్మరి సామాజిక వర్గం తప్ప అన్ని కులాల వారు, అన్ని మతాల వారున్నారు. ఇదీ స్థూలంగా ఆ గ్రామ స్వరూపం. ఆ ఊరి పేరు తునికి ఖల్సా, మండలం వర్గల్, జిల్లా సిద్దిపేట. 1950, మే 21 వరకు ఈ గ్రామాన్ని తునికి అనే పేరుతో పిలిచేవారు. ఈ ప్రాంతంలో తునికి ఆకు (బీడీలు చేసే ఆకు) ఎక్కువగా లభించడంతో తునికి అనే పేరు వచ్చినట్టు చెప్తారు. ఖల్సా అనగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా కలిగి ఉన్న భూములని అర్థం. ఈ గ్రామంలో ఇప్పటికి దాదాపు 500 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది. (ఖల్సా అంటే స్వచ్ఛమైనది.) 1950, మే 22 నుంచి ఈ గ్రామాన్ని తునికి ఖల్సాగా ప్రభుత్వం పేరు మార్చింది. ఈ గ్రామం చుట్టుపక్కల తునికి పేరుతో తునికి మక్త, తునికి బొల్లారం గ్రామాలున్నాయి. ఈ గ్రామం నెహ్రూ ఓఆర్ఆర్‌కు 20 కిలోమీటర్ల దూరంలో, రాజీవ్ రహదారికి 6 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఇక్కడ అన్నిరకాల రాజకీయ పార్టీలున్నాయి. ఇక్కడి వ్యవసాయ భూములు స్థానికులకు 1,113 ఎకరాలు, స్థానికేతరులకు 1,203 ఎకరాలున్నాయి. భూమి ఉన్న కుటుంబాల సంఖ్య 534, భూమి లేని కుటుంబాల సంఖ్య 396. సామాజిక వర్గాల వారీగా భూమి ఉన్న కుటుంబాల వివరాలు: ఎస్టీ: 0, ఎస్సీ: 135, బీసీ: 363, ఓసీ: 36, మైనారిటీ: 25. ఇక్కడి ప్రజలందరూ వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఇక్కడికి వంటిమామిడి కూరగాయల మార్కెట్ దగ్గరగా ఉండటంతో ఆధునిక పద్ధతిలో కూరగాయలు సాగుచేస్తారు. కూరగాయలు, ఆకుకూరలు, వరి, ఆలుగడ్డ ఇక్కడి ప్రధాన పంటలు. ప్రధాన సాగునీటి వసతి బోర్లు, చెరువు కుంటలు. కొండపోచమ్మ రిజర్వాయర్ నిర్మాణంతో ఇక్కడ భూగర్భ జలాలు పెరిగాయి. కూరగాయలు పండించడంతో ఇక్కడ రైతు, రైతు కూలీలకు నిత్యం పని దొరుకుతున్నది. రైతులకు, రైతు కూలీలకు చేతిలో ఎప్పుడూ డబ్బులుంటాయి. సుమారు 32 జతల ఎడ్లు, 46 ట్రాక్టర్లు, 19 ట్రాలీ ఆటోలు, 5 ప్యాసింజర్ ఆటోలు, 21 కార్లు, దాదాపు ప్రతి ఇంటికి ఒక సైకిల్ మోటార్ ఉన్నాయి. చాలామందికి పాలిచ్చే బర్రెలున్నాయి. 80 శాతం మంది అక్షరాస్యులే. ఇంత పెద్ద గ్రామంలో ఒక హోటల్, ఒక స్వీట్‌షాప్, ఐదు బెల్ట్ షాపులు మాత్రమే ఉన్నాయి. యువత కూడా వ్యవసాయం పనులు, రకరకాల కంపెనీలలో ఎవరి పనులకు వారు వెళ్లిపోవడం మూలంగా ఇక్కడ ఆరోగ్యకరమైన వాతావరణం ఉన్నది. ఇక్కడి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటున్నది. తక్కువ మంది ప్రభుత్వ ఉద్యోగులున్నారు. రెండు కుటుంబాలు మినహా దాదాపు అన్ని కుటుంబాలు వారి స్తోమతకు తగ్గట్టుగా అవసరాలు తీర్చుకునే స్థితిలో ఉన్నారు. ఇక్కడ పంచాయితీలు చాలా తక్కువ. చిన్న, చిన్న పంచాయితీలను కూడా గ్రామ పరిధిలో పరిష్కరించుకుంటారు. పోలీస్ స్టేషన్ వరకు ఈ గ్రామస్థులు పోరు అంటే అతిశయోక్తి కాదు. రాజకీయాలు, రాజకీయ పార్టీలు ఎన్నికల వరకే, ఎన్నికల తెల్లారి చాలా ఆత్మీయంగా కలిసి ఉంటారు. ఈ గ్రామం వర్గల్ మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఈ గ్రామ పంచాయతీలో 12 వార్డులున్నాయి. గ్రామ పంచాయతీలో 9 మంది సిబ్బంది పనిచేస్తారు. ఒక ట్రాక్టర్ ఉన్నది. గ్రామం ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంటుంది. ఐదు వాటర్ ట్యాంకులు, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ, వంటగ్యాస్ కనెక్షన్ ఉన్నది. వ్యక్తిగత మరుగుదొడ్లున్నాయి. ఇక్కడ ఎక్కువగా ఆర్‌సీసీ ఇండ్లున్నాయి. ఈ ఊరు మాంసం విక్రయాలకు పేరుగాంచింది. గ్రామంలోని ప్రతి వీధికి సూచిక బోర్డులను ఏర్పాటుచేశారు. పార్కు, పార్కులో తెలంగాణ తల్లి, బతుకమ్మ విగ్రహాలు, జాతీయ జెండా ఉన్నది. గ్రామంలో చాలామంది జాతీయ నాయకుల విగ్రహాలున్నాయి. ఈ గ్రామంలో నూతన పంచాయతీ భవనం, జాతీయ బ్యాంకు, కరెంటు సబ్‌స్టేషన్, శ్మశానవాటిక, హైస్కూల్, ప్రైమరీ స్కూల్, అంగన్వాడీ కేంద్రం, ప్రైవేట్ పాఠశాల, రైతువేదిక, గ్రామ దేవతలు, అన్ని కులాలకు చెందిన పెద్ద పెద్ద దేవుని గుళ్లు, మసీదులున్నాయి. ఏటా ఏదో ఒక కులంవారు వారి వారి కులదేవతలకు పెద్ద ఎత్తున పండుగలు చేస్తారు. ఊరు నిండా సిమెంట్ రోడ్లు. గత ప్రభుత్వంలో 98 డబుల్ బెడ్‌రూంలు కట్టి అర్హులకు అందజేశారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా/ చేయూత పింఛన్ల వంటి పథకాలతో పాటు వృద్ధాప్య పింఛన్లు 179, వితంతు పింఛన్లు 184, వికలాంగుల పింఛన్లు 36, బీడీ వర్కర్స్ పింఛన్ 18, ఒంటరి మహిళల పింఛన్లు 9 మందికి వస్తున్నది. అటు వ్యవసాయం, ఇటు కంపెనీలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల మూలంగా ప్రజల చేతిలో డబ్బులాడుతున్నాయి. గత ఎనిమిదేండ్ల నా పరిశోధనలో ఈ గ్రామం స్వయం సమృద్ధి సాధించి ఆర్థికపరమైన ఇబ్బందులకు గురికాకుండా ఉన్నది. గత పదేండ్లుగా ఒక రైతు, ఇద్దరు రైతుకూలీలు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ గ్రామంలో ప్రస్తుతం ఒక ఎకరా భూమి ధర రూ. ఒక కోటి పైన పలుకుతున్నది. పనిలో, సమష్టి నిర్ణయాలలో, గ్రామాభివృద్ధిలో ఈ గ్రామం మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నది.

# సైద్ధాంతిక నిబద్ధతకు నిలువుటద్దం

నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, ఏళ్ళతరబడి ఉద్యమాల్లో, అజ్ఞాత వాసంలో గడిపిన అలుపెరుగని కమ్యూనిస్టు నిస్వార్థ పోరాట యోధుడు చంద్ర రాజేశ్వరరావు. కమ్యూనిస్టు పార్టీకి ఆరున్నర దశాబ్దాల పాటు వివిధ హోదాల్లో సేవలందించిన నిబద్ధత కలిగిన మహా నేత రాజేశ్వరరావు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కి 28 సంవత్సరాల సుదీర్ఘ కాలం నేతృత్వం వహించిన రాజేశ్వరరావు జీవితం సైద్ధాంతిక నిబద్ధతకు, నిజాయితీకీ నిలువుటద్దం. చంద్ర రాజేశ్వరరావు భారత కమ్యూనిస్టు పార్టీ తొలితరం అగ్రనాయకుల్లో ఒకరు. పేరుకు తగినట్టుగానే ప్రత్యర్థులపై చంద్ర ప్రచండత్వం ప్రదర్శించేవారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులతో మమేకమైన కమ్యూనిస్టు ఆయన. ఎంతటి వారితో నైనా తన అభిప్రాయాలను నిక్కచ్చిగా వెల్లడించేవారు. నెహ్రూ, ఇందిరాగాంధీలు తీసుకున్న నిర్ణయాల్లో ప్రజోపయోకరాలను సమర్థించినా, నిరంకుశ చర్యలను వ్యతిరేకించిన నిష్పక్షపాతి ఆయన.పీడిత, తాడిత జనోద్ధరణ కోసం ఎంతో ఉజ్వలమైన భవిష్యత్‌ను వదులు కుని కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించిన ఆయన పేదల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచారు. పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, తరిమెల నాగిరెడ్డి, నీలం రాజశేఖరరెడ్డి, తదితర పార్టీ అగ్రనాయకులతో కలిసి, దశాబ్దాల పాటు రాష్ట్రంలోనే కాక, దేశంలోని పలు ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేశారు. కృష్ణా జిల్లా చల్లపల్లి మండలంలోని మంగళాపురం గ్రామంలో 1914 జూన్ ఆరవ తేదీన పెద్ద భూస్వాముల కుటుంబంలో జన్మించిన రాజేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీలో చేరిన తరువాత ఆ భూస్వాములకు వ్యతిరేకంగా, భూమి లేని నిరుపేదల తరఫున దశాబ్దాలపాటు పోరాటం జరిపారు. రాజేశ్వరరావు ప్రాథమిక విద్యాభ్యాసం మంగళాపురంలో, సెకండరీ విద్య చల్లపల్లిలోనూ సాగింది. బందరు హిందూ స్కూలులో ఎస్సెస్సెల్సీ పూర్తిచేశారు. విద్యార్థి దశలోనే రాజేశ్వరరావు క్రీడాకారునిగా, పేదల పాలిట ఆత్మీయునిగా పేరొందారు. మహాత్మా గాంధీ పిలుపుపై సాగిన ఉప్పు సత్యాగ్రహంలో వలంటీర్‌గా పని చేశారు. యుక్తవయసులోనే విప్లవ భావాల పట్ల ఆకర్షితులయ్యారు. మహాత్మాగాంధీ ఉద్యమాల్లో పనిచేస్తున్నా, విప్లవ కిశోరాలైన భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ వంటివారి పట్ల ఆరాధనా భావాన్ని పెంచుకున్నారు. బెనారస్ హిందూ యూనివర్శిటీలో చదువుకుంటున్న రోజుల్లోనే ఆయన హిందూ, ముస్లిం ఐక్యత కోసం ఎంతోకృషి చేశారు. కమ్యూనిస్టు నాయకులను ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం మీరట్ కుట్ర కేసులో ఇరికించి జైళ్ళలో పెట్టినప్పుడు వారు విడుదల చేసిన ప్రకటన రాజేశ్వరావును ఉత్తేజపర్చింది. వామపక్ష భావాలున్న విద్యార్థులందరినీ ఐక్యపర్చి సాటి విద్యార్థులతో కలిసి ఒక స్టడీ సర్కిల్‌ని ఏర్పాటు చేశారు. తరువాత అది 'యంగ్ కమ్యూనిస్టు లీగ్'గా అవతరించింది.బెనారస్ హిందూ యూనివర్శిటీలో చదువుకునే రోజుల్లోనే మతవాద, మితవాద వర్గాలను ధైర్యంగా ఎదుర్కొన్న ధీశాలి రాజేశ్వరరావు. తరచుగా



ఘర్షణలకు దిగడం, కమ్యూనిస్టు వర్గానికి నాయకత్వం వహించడంతో బిఎస్సీ పూర్తి కాకముందే ఆయన యూనివర్శిటీ నుంచి టీసీ తీసుకుని బయటికి వచ్చారు. బెనారస్‌లో ఉండగానే ఆయన లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకు హాజరయ్యారు. జవహర్‌లాల్ నెహ్రూ సోవియట్ రష్యా సందర్శించి వచ్చిన తరువాత సోషలిజం, స్వాతంత్ర్య పోరాటంలో కార్మిక, కర్షక పాత్ర, వర్గ సంఘాలు, వర్గ పోరాటాల పేరిట రాసిన వ్యాసాలు రాజేశ్వరరావును విశేషంగా ఆకర్షించాయి.అదే సందర్భంలో ఆయన మహాత్మా గాంధీని కలిసిన విద్యార్థి బృందంలో ఉన్నారు. తరువాత ఆయన విశాఖలో మెడిసిన్‌లో చేరినా, ఆయన కమ్యూనిస్టు భావాల ప్రచారానికి నిడమర్తి ఉమారాజేశ్వరరావు ప్రభృతులతో కలిసి స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేశారు. కమ్యూనిస్టు భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేశారు. ఉద్యమంలో చురుకుగా పాల్గొనడం వల్ల ఆయన చదువు బెనారస్‌లోనూ, విశాఖలోనూ సవ్యంగా సాగలేదు. తండ్రి అభిమతానికి వ్యతిరేకంగా ఆయన సావిత్రమ్మతో వివాహాన్ని అతి నిరాడంబరంగా దండల మార్పుతో చేసుకున్నారు. వారి వివాహానికి ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు మద్దూరి అన్నపూర్ణయ్య పెళ్ళిపెద్దగా వ్యవహించారు. సావిత్రమ్మ కూడా భర్త మార్గంలోనే కమ్యూనిస్టు ఉద్యమం ప్రచారం కోసం జీవితాంతం కృషిచేశారు. వివాహానికి గుర్తుగా మెడలో వేసుకున్న గొలుసు రాయిని తీయించి ఎర్ర నక్షత్రాన్ని వేసుకోవడం ఆమె నిబద్ధతకు నిదర్శనం. పార్టీ నిర్ణయం మేరకు పూర్తి కాల కార్యకర్తగా పనిచేయడం కోసం ఆమె శాంతినికేతన్‌లో చదువు కోవాలనే ఆకాంక్షను బలవంతంగా అణగ దొక్కుకున్నారు. కృష్ణా జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ విస్తరణకు రాజేశ్వరరావు దంపతులు విశేషంగా కృషిచేశారు. కార్మిక, కర్షక సంఘాలను ఏర్పాటు చేసి, మంగళాపురం కూలీల పోరాటానికి, చల్లపల్లి జమిందారు అక్రమాలపై ఉద్యమానికి నేతృత్వం వహించారు. కృష్ణాజిల్లా తిరువూరు తాలూకాలో నైజాం సరిహద్దున ఉన్న తునికిపాడుకు వచ్చిన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి ప్రభృతులు నైజాంలో పరిస్థితి గురించి వివరించారు. ఆ క్రమంలోనే రాజేశ్వరరావుకు... ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చిర్రావూరి లక్ష్మీనరసయ్య ప్రభృతులు కూడా రావడంతో వారందరితో రాజేశ్వరరావుకు పరిచయాలు ఏర్పడ్డాయి. క్రమంగా తెలంగాణాలో అనేకసార్లు పర్యటించి తెలంగాణలో పార్టీ నిర్మాణానికీ, భువనగిరి ఆంధ్ర మహాసభ నిర్వహణకు తోడ్పడ్డారు. తెలంగాణా కమ్యూనిస్టు ఉద్యమ అగ్రనాయకులను సమన్వయ పర్చడంలో,సాయుధ పోరాటంలో కీలకపాత్ర వహించారు. భారత విప్లవోద్యమం గురించి స్టాలిన్‌తో చర్చించేందుకు అజయ్ ఘోష్, ఎస్ఏ డాంగే, బసవ పున్నయ్యలతో పాటు రాజేశ్వరరావు మాస్కో వెళ్లారు. రాజేశ్వరరావు ఎంత పెద్ద నాయకుడైనా ఏమాత్రం అభిజాత్యాన్ని ప్రదర్శించకుండా, నిరంతరం ఏదో తెలుసు కోవాలనే తపనతో ఉండేవారు. పుచ్చలపల్లి సుందరయ్య పట్ల ఎంతో గౌరవం ఉన్నా, అవిభక్త కమ్యూనిస్టు పార్టీ చీలినప్పుడు ఆయన భారత కమ్యూనిస్టు పార్టీకి నేతృత్వం వహించారు. రాజేశ్వరరావు సిద్ధాంతాలతో ఏనాడూ రాజీ పడలేదు. ఇందిర ప్రభుత్వం తీసుకున్న ప్రగతి శీల చర్యలకు మద్దతు ఇస్తూనే, ఆమె నిరంకుశ పోకడలను తీవ్రంగా వ్యతిరేకించే వారు. 1970వ దశకంలో దేశవ్యాప్తంగా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో సాగిన భూ ఆక్రమణ ఉద్యమం పార్టీ ప్రతిష్ఠను పెంచి, అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ ఉద్యమం విజయవంతం కావడంలో రాజేశ్వరరావు పాత్ర గణనీయం. ఆయన పిత్రార్జిత ఆస్తిలో తన వాటాను పూర్తిగా పార్టీకోసం వెచ్చించారు. పార్టీకి ఆయన విరాళంగా ఇచ్చిన లక్షలాది రూపాయిలతో ఆరోజుల్లో వందలాది ఎకరాలను కొనగలిగి ఉండేవారనేది వాస్తవం.ఆయన ఢిల్లీ వెళ్ళినా,ఎక్కడికి వెళ్ళినా పార్టీ కార్యాలయాల్లోనే బస చేయడం, తన బట్టలను తానే ఉతుక్కోవడం నిరాడంబర జీవితం తానికి ప్రబల నిదర్శనాలు. అక్టోబర్ విప్లవం 60వ వార్షికోత్సవాల సందర్భంగా భటిండాలో జరిగిన పార్టీ మహాసభలో ఆమోదించిన తీర్మానం చరిత్రాత్మకమైనది. రాజేశ్వరరావు సోవియట్ యూనియన్‌లో గోర్బాచెవ్ ప్రవేశపెట్టిన సహకార వ్యవసాయం, కాంట్రాక్ట్ సేద్య విధానాలను రాజేశ్వరరావు సమర్థించారు. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తరువాత సంభవించిన పరిణామాల పట్ల ఆయన చివరి రోజుల్లో ఎంతో కలత చెందారు. ప్రపంచంలో ఎక్కడ ప్రగతి శీల పోరాటాలు జరిగినా వాటికి ఆయన మద్దతు ప్రకటించేవారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు అనేక సమస్యలపై ఒకే అభిప్రాయాన్ని కలిగి ఉన్నప్పటికీ, సిపిఎం వ్యతిరేక ధోరణి వల్ల ఉభయ కమ్యూనిస్టు పార్టీల పునరేకీకరణ ప్రక్రియ ఆలస్యమవుతోందని ఆవేదన చెందేవారు. ఆయన ఎన్నో పురస్కారాలను పొందినా,1994 లో పొందిన సోవియట్ యూనియన్ ఆర్డర్ ఆఫ్ లెనిన్ పురస్కారం అత్యంత ప్రతిష్ఠాకరమైనది. సుదీర్ఘకాలం పార్టీకోసం అహర్నిశలు కృషిచేసిన రాజేశ్వరరావు 80 వ ఏట 1994 ఏప్రిల్ 9వ తేదీన హైదరాబాద్‌లో కన్నుమూశారు.

## మానవత్వం ఉన్న మంచి డాక్టర్ ఇక లేరు



**సూర్య ప్రతినిధి మర్రిగూడ** మర్రిగూడ గుడిలో బడిలో దావకణాలు అనేకమైన మౌలిక సదుపాయాలు కల్పించి మానవత్వం గల గొప్ప డాక్టర్ గా పేరుపొందిన డాక్టర్ ఇక లేరు మానవత్వం ఉన్న ఆ డాక్టర్ గురించి తెలుసుకుందాం మర్రిగూడ మండలంలోని శివన్నగూడ గ్రామానికి చెందిన చిన్న పిల్లల డాక్టర్ కుంభం ఇంద్రారెడ్డి అనారోగ్యంతో ఆదివారం ఉదయం మరణించాడు ఉస్మానియా మెడికల్ కాలేజీ లో చిన్నపిల్లల డాక్టర్ గా వైద్యం అభ్యసించి సంతోష్ నగర్ లో తక్కువ ఫీజుతో ఎంతోమందికి వైద్య సేవలు చేశారు ఆయన ఇక్కడి ప్రజలకు ఫీజు లేకుండా వైద్య అందించి రవాణా ఖర్చు సదుపాయం కూడా కల్పించాడు ఎవరైనా సహాయం కోరిన అనగడప కట్టిన వెంటనే స్పందించి ఏ విధమైన సహాయ సహకారం చేసి అందరి మనసును పొందాడు దేవాలయాలకు పిల్లలు విద్యాభ్యాసానికి పాఠశాలకు ఆసుపత్రులకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించి ప్రజల గుండెలో చిరస్థాయిగా ముద్ర వేశాడు గ్రామంలో ప్రతి ఒక్కరికి భక్తి భావం ఉండాలని పూజారులకు సైతం తన సొంత ఖర్చుతో వేతనం అందించినాడు మానవత్వం ఉన్న మంచి డాక్టర్ గా మరణించాడని తెలుసుకున్న మర్రిగూడ మండల ప్రజలు తండోపతండాలుగా వెళ్లి తమ సంతాపం తెలియజేశారు

# మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి ప్రజలకు చాలా ఇబ్బందులు



### ఉదయం 3 గంటల నుంచే క్యూ లైన్

### తుర్కయంజాల్ లో మరో 2 రేషన్ షాప్ డీలర్లను నియమించాలి ప్రజల ఆవేదన

**తుర్కయంజాల్ ,జూన్ 08, ప్రభాత సూర్య:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 3 నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం కోసం ప్రజలు ఉదయం 5 గంటల నుంచే రేషన్ దుకాణాల వద్ద బారులు తీరుతున్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి ఒక్కొక్కరికి 6 కిలోలు చొప్పున బియ్యం ఇవ్వడం జరుగుతుంది. జూన్, జూలై , ఆగస్టు మూడు నెలలకు సంబంధించిన బియ్యం కావడంతో పేదలు తమ పనులను సైతం పోకుండా రేషన్ దుకాణాల వద్ద పడి కాపులు కాస్తున్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తుర్కయంజాల్ గ్రామం లో రేషన్ దుకాణ%శీ% వద్ద జనాలు భారీ క్యూ లైన్ల తో దర్శనమిస్తున్నారు. మూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యం ఒక నెలలో ఇస్తారని వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలు తెలుసుకోవడంతో రేషన్ డీలర్లకు, ఇటు ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. ఇది ఇలా ఉండగా రేషన్ షాపుల వద్ద ఉదయం నుంచి క్యూ లైన్ లలో ఉన్న వారికి రెవెన్యూ అధికారులు, రేషన్ సరఫరాల అధికారులు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంకా 25 రోజులపాటు రేషన్ బియ్యం ఇవ్వడం జరుగుతుండడంతో ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు , రేషన్ సరఫరాల అధికారులు ప్రజలకు సరైన వసతులను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.


## మణికొండ బాల్ బ్యాడ్మింటన్ ఆధ్వర్యంలో యువకులు, వయోజనులకు పోటీలు




**గండిపేట్, : సూర్య ప్రతినిధి :** మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ తరపున బాల్ బ్యాడ్మింటన్ క్రీడ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని గ్రేటర్ అలకాపురి రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉత్తంకుమార్ రెడ్డి, ఎన్ఎండిసి నవరత్న జర్మెంటన్ హాస్పిటల్ సంతోష్ లు వెల్లడించారు. ఆదివారం మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్ఎండిసి సహకారంతో తెలంగాణ వయోజనుల యువకుల టోర్నమెంట్లను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు అసోసియేషన్ కృషి చేయడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ క్రీడను అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు రామ్మోహన్రావు, ముఖ్య కార్యదర్శి శ్రీనివాస్, హరినాథ్ రెడ్డి, నరహరి శాస్త్రి, రమేష్, శ్రీనివాస్, సంస్థ ముఖ్య సలహాదారుడు అందే లక్ష్మణ్ రావు లు పాల్గొన్నారు. టోర్నమెంట్లో మణికొండ, కూకట్పల్లి హౌసింగ్ బోర్డు, గాయత్రి, చేవెళ్ల, సీతాఫల్ మండి, ఆజంపుర, ఎన్జీవో, బోపాల్ పల్లి, గట్టుప్పల్, బిహెచ్ఇఎల్ సంకల్ప తదితరులు టీంలు పాల్గొన్నాయి.

## మానవత్వం కలిగిన చిన్నపిల్లల వైద్యుడు ఇక లేరు

**మర్రిగూడ, ప్రభాత సూర్య :** మండలంలోని శివన్నగూడ గ్రామానికి చెందిన ప్రముఖ చిన్నపిల్లల డాక్టర్ ఇంద్రారెడ్డి ఆదివారం ఉదయం అనారోగ్యంతో కన్నుమూశారు. ఉస్మానియా మెడికల్ కాలేజీ నుంచి పీడియాట్రిక్స్‌లో నిపుణత సాధించి, సంతోష్‌నగర్ ప్రాంతంలో వైద్య సేవలందిస్తూ ఎన్నో కుటుంబాలకు ఆశ్రయంగా నిలిచారు. తన సొంత గ్రామానికి సేవ చేయాలన్న తపనతో మారుమూల ప్రదేశాలలో చిన్నారుల ఆరోగ్యంపై అపారమైన శ్రద్ధ చూపించారు. ఆరోగ్య సేవల కోసం దూరం వెళ్లలేని గ్రామస్తులకు నిత్యం ఉచితంగా వైద్య సేవలు అందించడమే కాక, అవసరమైన వారిని రవాణా సౌకర్యంతో ఆసుపత్రులకు చేరేలా చూశారు. మానవత దయ, సహాయ పరుడు స్వభావంతో ఎవరి కోరిక అయినా ఆప్యాయంగా స్పందించి అందరి మనసులు గెలుచుకున్నారు. దేవాలయాల నిర్మాణానికి, పాఠశాలలకు, ఆరోగ్య కేంద్రాల స్థాపనకు తన వంతుగా పెద్దఎత్తున సహాయం చేశారు. పూజారుల వేతనాలు తన ఖర్చులతో అందించడమే కాక, భక్తి భావాన్ని గ్రామస్తుల్లో కలిగించడానికీ కృషి చేశారు. ఈ గొప్ప మానవతావాది మరణవార్త తెలుసుకున్న గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన సేవలను తలచుకుంటూ హైదరాబాద్‌లోని అంత్యక్రియలకు హాజరై, ఆయనకు చివరి గౌరవం తెలిపారు. గ్రామ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే మహా మానవుడు డాక్టర్ కుంభం ఇంద్రారెడ్డి కన్నీటి నివాళు లు అర్పించారు.



# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల యాదగిరి మృతి బాధాకరం





### వారి మృతదేహానికి నివాళులర్పించి ఆర్థిక సాయం అందజేసిన

### కాంగ్రెస్ పార్టీ యాదాద్రి జిల్లా కార్యదర్శి ముద్దంగుల నరసింహ, ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపూర్, జూన్ 08( సూర్య ప్రతినిధి ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల యాదగిరి గత కొద్దిరోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు.వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ముద్దంగుల నరసింహ 5,000, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి 5,000 కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, నారాయణపురం మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నర్సింహ,ఎండి అక్బర్ అలీ, రాత్తిపెల్లి యాదయ్య, రాచకొండ రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్, పెద్దగోని విష్ణు గౌడ్, అంతటి స్వామి గౌడ్, మహేశ్వరం విగ్నేశ్వర్, రెవలపల్లి గోపాల్, చిలువేరు చిన్న సోమయ్య,గుండమళ్ళ బాలకృష్ణ, గోల్కొండ అంజయ్య, రజక సంఘం అధ్యక్షులు ఉప్పల వెంకటేష్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, పల్లె ఆనంద్ గౌడ్, అబ్బనగోని వంశీ యాదవ్,రజక సంఘం సభ్యులు ఏపూరి గోపాల్, పున్నం రాములు, ఉప్పల స్వామి తదితరులు పాల్గొన్నారు

## మాగంటి గోపీనాథ్ సేవలు చిరస్మరణీ


### మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్



**గండిపేట్, : సూర్య ప్రతినిధి :** దివంగత జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ సేవలు చిరస్మరణీయమని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ అన్నారు. మాగంటి గోపీనాథ్ మృతి వార్త తెలుసుకున్న ఎస్ వెంకటేష్ స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి గోపీనాథ్ నివాసానికి తరలివెళ్లి నివాళి అర్పించారు. గోపీనాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళి అర్పించిన వారిలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా, జి రాజు, ఉప్పల్ శీను, కార్తీక్, భాస్కర్ నేత, భూదేవి, ఏర్వసరిత నేత, ఏర్వమహేష్ నేత, సునీల్, రాజ్ కుమార్, బొంబాయి రవి, తిమ్మప్ప, మల్లేష్, రాజు, అమృతమ్మ, మైబమ్మ, శివారెడ్డి, భరత్ తదితరులు ఉన్నారు.

# శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న అందెల శ్రీరాములు

**మహేశ్వరం, ప్రభాత సూర్య :** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు అందెల శ్రీరాములు ని ఘనంగా స్వాగతించి సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరాములు సంస్కృతి, సాంప్రదాయాల ప్రాముఖ్యతను వివరించి, ఇలాంటి పవిత్ర ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం మరియు మల్లికార్జున స్వామి ఆశీర్వాదాలు ఎప్పటికీ ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, యాతం పవన్ కుమార్, కార్పొరేషన్ ఓబిసి మోర్చా అధ్యక్షులు పెరమోని నరేష్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి, పెద్ద గొల్ల శంకరయ్య యాదవ్, మరియు ఇతర నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కళ్యాణ మహోత్సవం గ్రామ అభివృద్ధికి కొత్త దిశగా నడిపించే చిహ్నంగా నిలిచింది.



## రాష్ట్ర క్యాబినెట్‌లోకి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు చోటు కల్పించాలి

### నార్సింగి మాజీ కౌన్సిలర్ ఉషారాణి



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** తెలంగాణ క్యాబినెట్ లోకి రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ కు చోటు కల్పించాలని నార్సింగ్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. నాలుగు పర్యాయాలు ఓటమి ఎరగకుండా గెలుస్తూ వస్తున్న ప్రకాష్ గౌడ్ కు మంత్రివర్గంలో చోటు కల్పిస్తే మరిన్ని సేవలను ఎమ్మెల్యే నుంచి పొందవచ్చని ఆమె తెలిపారు. రంగారెడ్డి జిల్లాకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదని, ప్రస్తుత ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు స్థానం కల్పించాలని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ జనంతో మమేకమై పనిచేసే ప్రకాష్ గౌడ్ కు మంత్రి పదవి ఇవ్వాల్సిన అనివార్యత ఉందన్నారు. ఈ మేరకు అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

- 10 న ముత్యాలమ్మ దేవర మహోత్సవం
- వేల సంఖ్యలో తరలిరానున్న భక్తులు....
- ఏర్పాట్లు చేస్తున్న ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగరాజు

**గుంతకల్లు, జూన్ 08( సూర్య ప్రతినిధి):** కోరిన కోర్కెలు తీర్చే భక్తుల ఇల వేల్పుగా విరాజిల్లు తున్న ముత్యాలమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగా రాజు వేకువ జామున అమ్మవారిని ప్రత్యేక ఆలంకరణ చేశారు. పలు గ్రామాల నుంచి భక్తు లు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వా మివారిని దర్శించుకున్నారు. కోర్కెలు నెరవేరిన భక్తులు స్వామివారికి మొక్కులు నెరవేర్చారు.

**జూన్ 10న ముత్యలమ్మవ్వ దేవర**

మంగళవారం అమ్మవారి దేవరకు భారీ ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగరాజు స్వామి తెలిపారు. దేవరకు వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు.దేవర ఉత్సవంలో పాల్గొనే భక్తులకు తాగునీరు, వసతి, భోజన ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. దేవర ఉత్సవంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన భక్తులను కోరారు.



## దివంగత గోపీనాథ్కు నివాళి అర్పించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**గండిపేట్, : సూర్య ప్రతినిధి** జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ మృతి తీవ్రంగా కలచివేసిందని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. ఆదివారం మాగంటి గోపీనాథ్ మృతి వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం గోపీనాథ్ నివాసానికి తరలివెళ్లి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్ పార్థివదేహానికి అర్పించి గోపీనాథ్ కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు.



## మునుగోడు ప్రజలను నిరాశపరిచిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం

**డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ**



**సంస్థాన్ నారాయణపూర్, జూన్ 08( సూర్య ప్రతినిధి ):** తెలంగాణ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వకుండా నిరాశపరచడం కాంగ్రెస్ శ్రేణులు, మునుగోడు ప్రజలు రైతాంగము జీనించుకోలేక పోతుంది. మునుగోడు ప్రజల చిరకాల కోరిక ఈ ప్రాంతానికి మంత్రి ఉండాలని ఈ ప్రాంతం సాగు జలాలు రావాలని వైద్య, విద్య రంగము పరిశ్రమలు రోడ్లు అభివృద్ధి చెందాలంటే తరతరాల నుంచి వెనుకబడిన మునుగోడు ప్రాంతానికి మంత్రి ఉండవలసిందే అలాంటప్పుడే ఈ ప్రాంత ప్రజల రైతాంగ సమస్యలు పరిష్కారం అవుతుందని పట్టుదల కృషి అభివృద్ధి సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సాధించిన మహానేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రివర్గంలో స్థానం కల్పించకపోవడం దురదృష్టకరమని ఏ ప్రాంత ప్రజల మనోభావాలను కాంగ్రెస్ అధిష్టానం గమనించలేదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ఎన్నికలలో ఈ ప్రాంతాన్ని అణు అణువునా చూశారని కరువు పీడిత ప్రాంతమైన ఈ మునుగోడు అభివృద్ధి జరగాలంటే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తోనే సాధ్యమవుతున్నదని అభివృద్ధి చేయాలనే తపన పట్టుదల గల నాయకుడు మునుగోడు ఎమ్మెల్యే అని ఈ ప్రజల సంకల్పాన్ని నెరవేర్చిన వారు అవుతారని తరతరాల నుండి వెనుకబాటుతన%శీ% కరువు పీడిత ప్రాంతం రైతాంగ ఉద్యోగ పరంగా విద్యాపరంగా, అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే అధిష్టాన%శీ% గమనించి సామాజిక వర్గాన్ని దృష్టిలో పెట్టుకోకుండా మంత్రి పదవి ఇవ్వాలని యాదాద్రి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ అధిష్టానానికి ముఖ్యమంత్రి బహిరంగ లేఖ రాయడం జరిగింది.

## ట్రైనింగ్ సర్టిఫికెట్లు అందజేసిన డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ





**ఖమ్మం ( సూర్య ప్రతినిధి)** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఖమ్మం జిల్లా నందు నూతనంగా పోస్టింగ్ తీసుకొని 30 రోజులు ట్రైనింగ్ పూర్తి చేసిన 18 మంది వసతి గృహ సంక్షేమ అధికారులకు డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ ట్రైనింగ్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహం (బి) ఖమ్మం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ విధి నిర్వహణలో మంచి పేరు తీసుకురావాలని అడ్మిషన్ పెంపుదలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అందరూ స్థానికంగా నివాసం ఉంటూ విద్యార్థులకు అందుబాటులో ఉండాలని మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరమ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు కార్యదర్శి ఎన్ నాగేశ్వరరావు కోశాధికారి కే తిరుపతిరావు టీఎన్జీవోస్ ఈసీ మెంబర్ ఎన్.విజయ ఖమ్మం జిల్లాలో ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ శాఖలలో నూతనంగా జాయిన్ అయినా 27 మంది వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## మాదిగలకు మంత్రివర్గంలో ప్రాధాన్యత పట్ల హర్షం


**-తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు కోరిపల్లి శ్రీను**



**ఖమ్మం( సూర్య ప్రతినిధి )** మాదిగలకు మంత్రివర్గంలో ప్రాధాన్యత పట్ల తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు కోరిపల్లి శ్రీను హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ధర్మపురి శాసనసభ్యులుగా గెలిచి క్యాబినెట్ మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన మన మాదిగల ముద్దుబిడ్డ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి తెలంగాణ మాదిగ జాతి తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## బంజారా జాతీ ఓ మంచి నాయకుడ్ని కోల్పోయింది

**-మదన్ లాల్ కు నివాళులర్పించిన బహుజన నాయకులు**



**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** బంజారా జాతీ ఓ మంచి నాయకుడ్ని కోల్పోయిందని ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేనిదని ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోత్ భద్రునాయక్ అన్నారు. ఆదివారం రఘునాథపాలెం మండలం ఈర్లపూడిలో ఆదివారం జరిగిన మదన్ లాల్ సంస్మరణ సభకు పలువురు నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రు నాయక్ మాట్లాడుతూ ఎప్పుడు నవ్వుతూ అందరిని పలకరించే మదన్ అన్న బంజారా జాతి ప్రయోజనాల కోసం పనిచేశారని గుర్తు చేశారు. కింది స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారని ఆయన హఠాన్మరణం యావత్ బంజారా జాతికి తీరని లోటు అని భద్రు అన్నారు. గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి బోడా వీరన్న నాయక్ వీరనారీమణుల ఆశయసాధన సమితి జిల్లా అధ్యక్షురాలు ఉపేంద్ర బాయి బహుజన జేఏసీ కన్వీనర్ షేక్.నాజీమా కో కన్వీనర్ నకరెకంటి సంజీవరావు ఎల్ హెచ్ పీఎస్ నాయకులు వీరన్న నాయక్ రవీందర్ నాయక్ శ్రీనివాస్ నాయక్ రవి రమేష్ నాగరాజు వీరానారీమణుల నాయకురాళ్లు త్రివేణి జ్యోతి విజయ భవాని లక్ష్మీ, లత బహుజన జేఏసీ యూత్ అధ్యక్షుడు అఖిల్ సురేష్ నరేష్ నాయక్ తదితరులు మదన్ లాల్ చిత్రపటానికి నివాళులర్పించారు.

# స్నేహపురి కాలనీ ప్రెసిడెంట్ గా ' గంగిడి రాంరెడ్డి ఎన్నిక

**కాలనీ ఎన్నికల్లో 21 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన గంగిడి రాంరెడ్డి**
**స్నేహపురి కాలనీ అభివృద్ధికి శక్తి,వంచన లేకుండా నిరంతరం కృషి**
**సహకరించిన ఎమ్మెల్యే, కాలనీ వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు**
**స్నేహపురి కాలనీ అభివృద్ధికి,సంక్షేమానికి నిరంతరం పాటుపడతా**
**కాలనీ వాసుల సమక్షంలో నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవం**






**తుర్కయంజాల్,జూన్ 8, ప్రభాత సూర్య:** తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని ఇంజాపూర్ లోని స్నేహపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా గంగిడి రాంరెడ్డి ఎన్నికయ్యారు. కాలనీ పెద్దల సమక్షంలో నిర్వహించిన ఎన్నికల్లో గంగిడి రాంరెడ్డి తమ సమీప ప్రత్యర్థి కట్టా అచ్చుతా రెడ్డిపై గెలుపొందాడు. మొత్తం సుమారు కాలనీలో 125 ఓట్లు ఉండగా అందులో గంగిడి రాంరెడ్డికి 73, కట్టా అచ్చుతా రెడ్డికి 52 ఓట్లు వచ్చాయి. 21 ఓట్ల మెజారిటీతో గంగిడి రాంరెడ్డి విజయం సాధించాడు. ఈ సందర్భంగా గంగిడి రాంరెడ్డి విజయం సాధించడం పట్ల కాలనీ వాసులు ఆదివారం కాలనీలో నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం నిర్వహించారు. గౌరవ సలహదారులు వడ్ల భాస్కరాచారి అధ్యక్షతన నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. స్నేహపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా గంగిడి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తంగెల్ల సతీష్ రాజు, గౌరవ సలహాదారులుగా వడ్ల భాస్కరాచారి, చీఫ్ కోఆర్డినేటర్ గా ఆలేటి మల్లేశం, ఉపాధ్యక్షులుగా ఎడ్ల గౌరిశంకర్, పి.శ్రీపాల్, పి.తిరుపతయ్య, కార్యదర్శులుగా సీహెచ్ శ్రీనివాసచారి, యాదగిరి, వి.మురళీ మోహన్, కోశాధికారిగా ఎన్.శ్రావణ్ కుమార్, సహాకోశాధికారిగా సీహెచ్ మహిపాల్ రెడ్డి, కార్యానిర్వాహక కార్యదర్శులుగా ఎస్.రాజు గౌడ్, బి.శ్రీనివాస్, ఐలయ్య, ఎం.శాంతకుమారి, కార్యానిర్వాహక సభ్యులుగా ఎం.చంద్రశేఖర్ రెడ్డి, పి.సురేంద్ర, ఎం.రామకృష్ణా రెడ్డి, యు.శ్రీనివాస్, బి.మురళీ మోహన్, జి.శ్రీనివాస్ రెడ్డి, అహ్మద్ భాషా, పి.కల్పన శ్రీనివాస్ రెడ్డి, డి.అన్నపూర్ణ అంబయ్య, కె.సుచరిత గోవర్ధన్ రెడ్డి, తదితరులు పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతనంగా 3వ సారి ఎన్నికైన ప్రెసిడెంట్ గంగిడి రాంరెడ్డి మాట్లాడుతూ... గత 3 సంవత్సరాలుగా కాలనీ అభివృద్ధికి శక్తి వంచన కృషి చేశానని, ఎన్నో రకాల సేవలను కాలనీకి అందించానని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో స్నేహపురి కాలనీ అన్ని రంగాల్లో నెంబర్ వన్ గా అభివృద్ధి చెందడం జరిగిందన్నారు. ఇతర కాలనీలకు స్నేహపురి కాలనీ ఆదర్శం అన్నారు. కాలనీలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. కాలనీలో తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని, కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి సహకారంతో కాలనీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా కృషి చేస్తానన్నారు. కాలనీలో ఎలాంటి ఇబ్బందులూ ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కాలనీ సంక్షేమానికి అహర్నిశలు పాటుపడతానన్నారు. త్వరలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో కాలనీలో ఓపెన్ జిమ్ము, చిల్డ్రన్ పార్క్, ఐ లైట్స్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. డ్రైనేజీ, మౌలిక సదుపాయాల కల్పనపై నిరంతరం దృష్టి పెడతామన్నారు. కాలనీ అభివృద్ధికి కాలనీ వాసులంతా సహకరించాలన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో నిధులు రాబట్టి, కాలనీని మరింతగా అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. కాలనీ వాసుల అభివృద్ధి,సంక్షేమమే తమ ధ్యేయమని అన్నారు. కాలనీని మరింతగా విస్తరించేందుకు శాయ,శక్తులా కృషి చేస్తానని తెలిపారు. మరోసారి నమ్మకముంచి ఓట్లు వేసి 3వ సారి గెలిపించిన కాలనీ వాసులుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సహకరించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి, తాజా మాజీ కౌన్సిలర్ బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కాలనీ సభ్యులను కాలనీ వాసులు శాలువాలతో ఘనంగా సన్మానించి, మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, పెద్దలు, వివిధ కాలనీల ప్రెసిడెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ప్రణాళిక బడ్జెట్‌పై అవగాహన పెంచుకోవాలి





**ఎస్ఎస్‌టి కౌన్సిలర్: పి. మల్లేష్ యాదవ్**

**బ్యాంకుల్లో తీసుకున్న లోన్లు సకాలంలో చెల్లించి తిరిగి లోన్లు పొందగలరు:ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ ప్రభాకర్**

గుండాల, జూన్ 08( సూర్య ప్రతినిధి): యాదాద్రి భువనగిరి జిల్లా: గుండాల మండల పరిధిలోని వెల్మజాల గ్రామంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని కళాకారుల బృందం చేత నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ కౌన్సిలర్ మల్లేష్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరు ఆర్థిక ప్రణాళిక బడ్జెట్ పై అవగాహన కలిగి ఉన్నప్పుడే దేశం ఆర్థికంగా ఉంటుందని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రతి ఒక్క పథకాన్ని బ్యాంకుల్లో ఖాతా కలిగిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి జాగ్రత్తగా ఉండాలని సైబరు నేరాలకు గురైన వాళ్లు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి 24గం.లోపు ఫోన్ చేసి తెలియపరచాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ కార్డ్,ఈశ్రమ్ కార్డు,ప్రధానమంత్రి సురక్ష బీమాయోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన,సుకన్య సమృద్ధి యోజన అటల్ పెన్షన్ యోజన,ముద్ర యోజన,పీఎంఈపిజి లోన్లు అర్హులైన ప్రతి ఒక్కరు స్థానిక బ్యాంకులలో లబ్ది పొందాలని ప్రతి ఒక ఖాతాదారుడు సిబిల్ స్కోర్ పై అవగాహన పెంచుకోవాలని బ్యాంకులలో లబ్ధి పొందే ఏ పథకాలకు సంబంధించిన సమాచారం అయిన సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ కౌన్సిలర్లు ఉచిత సేవలు అందిస్తారని తెలిపారు.అనంతరం ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ ప్రభాకర్ మాట్లాడుతూ మహిళా సంఘం సభ్యులు, రైతులు తీసుకున్న లోన్లు సకాలంలో చెల్లించి తిరిగి లోన్లు పొందగలరని సకాలంలో చెల్లించిన లబ్ధిదారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందించే సబ్సిడీలు వర్తిస్తాయని ప్రతి ఒక్క ఖాతాదారులు బ్యాంకులకు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ కౌన్సిలర్ నోముల ప్రవీణ్, ఎస్బిఐ ఎఫ్ఐ ఆకుల సాంబ,కళాజాత బృందం విజయ్,వివోఏలు జయమ్మ,కలమ్మ,పురుషోత్తం గ్రామస్తులు మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రజకులను ఎస్సీలో చేర్చుటపై దృష్టి సారించాలి

**అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలి? మోహన్**

**కేంద్ర ప్రభుత్వం తక్షణమే లోక్ సభలో బిల్లు ప్రవేశపెట్టాలి? అశోక్**



**వికారాబాద్,జూన్ 08( సూర్య ప్రతినిధి):** ఒకే దేశం ఒకే రాజ్యాంగం ఒకే కులవృత్తి ఒకే రిజర్వేషన్ కలిగి ఉండెట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని గోపి రజక అన్నారు.వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రములో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మండల అధ్యక్షులు సిహెచ్ మోహన్ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన మండల సమావేశానికి ముఖ్య అతిథులుగా గోపి రజక , అంబేద్కర్ యువజన సంఘం అన్నారం అధ్యక్షులు సాయిలు హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఒకే కులవృత్తి చేసే ధోబీలకు భిన్న రిజర్వేషన్లు ఉండటం చేత ఆర్థిక అసమానతలు తలెత్తుతాయని ఆవేధన వ్యక్తం చేస్తూ ఎస్సీ జాబితాలో ఉన్న 18 రాష్ట్రాలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చెందుతున్నాయి మిగతా 11 రాష్ట్రాలు అందుకు భిన్నంగా ఉండటం చేత కడు బీదరికంలో మగ్గుతున్నారని వాపోయారు.రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏ.రేవంత్ రెడ్డి గత అసెంబ్లీలో రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని మాట్లాడిన మాటలను సాకారం చేసేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం లోక్సభలో బిల్లు ఆమోదించి దేశవ్యాప్తంగా ఒకే రిజర్వేషన్ కల్పించి రజక కులస్తులకు న్యాయం చేయాలని కోరారు. మండల సమావేశానికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి.అశోక్ , సి హెచ్.నాగేష్ ,ఎస్. నర్సిములు తదితరులు హాజరయ్యారు.

# విత్తనానికి తొందర పడొద్దు

**కరీంనగర్ :** ముందస్తు రుతుపవనాల రాకతో సంబరపడిన రైతన్నకు నిరాశే మిగిలింది. వానాకా లం సీజన్ ఆరంభంలో రోహిణికార్తె ప్రవేశించిన తొలిరోజునుంచి నాలుగైదు రోజులపాటు కురిసిన తొలకరి వర్షాలకు రైతులు సంబురపడ్డారు. జిల్లాలోని పలుచోట్ల దుక్కులు దున్ని పత్తి విత్తనాలు సైతం వేశారు. అయితే కొద్దిరోజులకే చినుకు కినుకు వహిస్తోంది. వారం రోజుల నుంచి వర్షం జాడ లేకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. మండుతున్న ఎండలతో వేసిన విత్తనం ఎండిపోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని చోట్ల విత్తనాలు వేసేందుకు ఎదురుచూస్తున్న రైతులకు చినుకుజాడ లేకపోవడంతో అదను దాటిపోతోందని ఆవేదన చెందుతున్నారు. నేటినుంచి మృగశిర కార్తె ప్రవేశిస్తుండగా.. ఈ కార్తెలోనైనా వరణుడు కరుణిస్తాడా అని ఆశతో ఎదురుచూస్తున్నారు. పంటల సాగును మృగశిర కార్తె నుంచి రైతులు ప్రారంభిస్తారు. ముందస్తు నైరుతి రుతుపవనాల రాకతో కొందరు రోహిణికార్తెలోనే పత్తి, మొక్కజొన్న విత్తనాలు వేశారు. పదిరోజుల నుంచి ఎండలు దంచికొడుతుండగా ఒక్క వర్షం పడలేదు. ఆదివారం నుంచి ప్రవేశిస్తున్న మృగశిర కార్తెలో సమృద్ధిగా వర్షాలు కురుస్తాయనే ఆశతో రైతులు ఎదురుచూస్తున్నారు. వాతావరణ శాఖ రాబోయే నాలుగురోజుల పాటు వర్షాలు కురుస్తాయనే సూచనతో విత్తనాలు మొ లకెత్తుతాయనే భరోసా కల్పించింది. వర్షాలు కురిసిన అనంతరమే విత్తనాలు వేయాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.




**3,43,240 ఎకరాల సాగు అంచనా**

జిల్లాలో ఈ వానాకాలంలో 3,43,240 ఎకరాలలో వివిధ పంటలు సాగులోకి వస్తాయని అధికారులు అంచనా వేశారు. వరి 2,76,500 ఎకరాలు, పత్తి 48వేల ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా వేస్తున్నారు. రోహిణి కార్తెలో ఇప్పటికే జిల్లావ్యాప్తంగా 28వేల ఎకరాల్లో పత్తి విత్తినట్టుగా అధికారులు అంచనా వేస్తున్నారు. వారం రోజులుగా ఎండలు దంచి కొడుతుండడంతో విత్తనాలు మాడిపోయే అవకాశముంది. భారీ వర్షాలు పడితే కానీ.. విత్తనాలు విత్తుకోవడం, నార్లు పోయడం చేయొద్దని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. కనీస వర్షపాతం నమోదయ్యాకే వరినాట్లు వేసుకోవాలని చెబుతున్నారు. కొందరు పోసిన నార్లు ఎండలతో దెబ్బతింటున్నాయి. మృగశిరలో మంచి వర్షాలు పడితే తప్పా వ్యవసాయంలో ముందుకు సాగొద్దని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు.

# సన్నాలకు బోనస్ ఏది?

**నిర్మల్ :** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 260 కొనుగోలు కేంద్రా ల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందులో నుంచి 171 సెంటర్లను ఇప్పటికే మూసేశారు. సన్నరకం ధాన్యాన్ని విక్రయించిన రైతులకు ఇప్పటి వరకు బోనస్ డబ్బులు అందలేదు. ధాన్యం డబ్బులు వారం, పది రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ అయినప్పటికీ బోనస్ డబ్బుల కోసం మాత్రం ఎదురుచూపులు తప్పడం లేదు. నిర్మల్ జిల్లాలో ఇప్పటి వరకు యాసంగి సీజన్‌కు సంబంధించి 25 వేల మెట్రిక్ టన్నుల సన్నరకం వడ్లను కొన్నారు. సన్నాలపై ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు జిల్లా రైతులకు రూ.12.50 కోట్లను చెల్లించాల్సి ఉన్నది. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ చెల్లింపుల విషయంలో ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇందుకు సంబంధించి డబ్బులు కూడా విడుదల చేయకపోవడంతో ఈ సారి రైతులకు బోనస్ కూడా అందే పరిస్థితి కనిపించడం లేదు. జిల్లా వ్యాప్తంగా ఈ యాసంగి సీజన్‌లో 1,17,085 ఎకరాల్లో రైతులు వరిసాగు చేశారు. ఈ సీజన్‌లో 1.83 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వస్తాయని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. ఇందులో 1.38లక్షల మెట్రిక్ టన్నులు దొడ్డురకం వడ్లు, 24వేల మెట్రిక్ టన్నులు సన్నరకం వడ్ల దిగుబడులు వస్తాయని పంటల ప్రణాళికలో పేర్కొన్నారు. ఇందులో నుంచి కొంతవరకు స్థానిక అవసరాలకు పోను 1,62,414 మెట్రిక్ టన్నుల ధాన్యం విక్రయానికి వస్తుందని అధికారులు లక్ష్యంగా నిర్ణయించారు. అందుకనుగుణంగా జిల్లాలో మొత్తం 330 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఇందులో ఐకేపీ సెంటర్లు 171, పీఏసీఎస్ కేంద్రాలు 147, డీసీఎంఎస్ 7, జీసీసీ ఆధ్వర్యంలో 5 సెంటర్లను ఏర్పాటు చేశారు. కాని కొనుగోళ్లు మాత్రం 260 కేంద్రాల ద్వారా చేపట్టారు. వీటిలో 131 ఐకేపీ సెంటర్లు, 112 పీఏసీఎస్, డీసీఎంఎస్ 13, జీసీసీ 4 కేంద్రాలు ఉన్నాయి. కాగా ఈ యాసంగి ధాన్యం సేకరణ మొత్తం లక్ష్యం 1,62,414 మెట్రిక్ టన్నులు కాగా ఈ సారి లక్ష్యానికి మించి ధాన్యం దిగుబడులు వచ్చాయి.



ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1,76,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందులో దొడ్డురకం 1,51,000 మెట్రిక్ టన్నులు కాగా, సన్నరకం 25 వేల మెట్రిక్ టన్నులుగా ఉన్నది. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం వరి కొనుగోళ్లు చివరి దశలో ఉన్నాయి. ఖానాపూర్, కడెం, దస్తూరాబాద్, తదితర మండలాల్లో వరి కోతలు ఆలస్యం కావడంతో ఆయా మండలాల్లో మాత్రమే కేంద్రాలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి 38,841 మంది రైతులకు రూ.267 కోట్లను చెల్లించాల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ.202 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఇంకా దాదాపు రూ.67 కోట్ల వరకు ధాన్యం డబ్బులను రైతులకు చెల్లించాల్సి ఉన్నది. వీటితో పాటు సన్నాలు విక్రయించిన రైతులకు చెల్లించాల్సిన రూ.12.50 కోట్ల బోనస్ డబ్బుల గురించి ప్రభుత్వం ఊసే ఎత్తడం లేదు.

**ప్రతిపాదనలు బుట్టదాఖలు**

నిర్మల్ జిల్లాలో కొనుగోలు చేసిన సన్నరకం ధాన్యానికి సంబంధించి 4,170 మంది రైతులకు రూ.12.50 కోట్లను రైతులకు బోనస్‌గా చెల్లించాల్సి ఉన్నది. ఈ బోనస్ చెల్లించాలని ఎప్పటికప్పుడు కొనుగోలు వివరాలను తెలుపుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించినప్పటికీ ఇందుకు సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి ఉత్తర్వులు వెలువడలేదు. జిల్లాలో ఇప్పటికీ రూ.267 కోట్ల విలువ చేసే దొడ్డు, సన్నరకం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇందులో నుంచిరూ.202 కోట్ల చెల్లింపులు కూడా పూర్తయ్యాయి. కాని సన్నరకం ధాన్యానికి మాత్రం బోనస్ డబ్బులను చెల్లించక పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటికే రుతుపవనాలు వచ్చి వానకాలం సాగు కోసం దుక్కులు దున్నుతున్న రైతులకు బోనస్ డబ్బులు వస్తే ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు. వానకాలంలో పండించిన సన్నాలకు బోనస్ అందడంతో ఈసారి కూడా బోనస్ డబ్బులు వస్తాయని రైతులు గంపెడాశతో మండు వేసవిలో సైతం సన్న వడ్లను సాగు చేశారు. సాగు నీటి ఇబ్బందులను అధిగమించి కేవలం బోనస్ వస్తుందన్న ఆశతో ధైర్యం చేసి సన్నాలను సాగు చేసిన రైతులకు ప్రస్తుతం ఎదురు చూపులు తప్పడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే బోనస్ చెల్లించాలని కోరుతున్నారు.

**బోనస్ డబ్బులు రూ.37 వేలు రాలేదు..**

నాకున్న 6 ఎకరాల పొలంలో మూడున్నర ఎకరాల్లో సన్నరకం వడ్లు వేసిన. 75 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో అమ్మిన. రూ.37వేల దాకా బోనస్ డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ అయితాయని చెప్పిన్రు. పంట అమ్మి దాదాపు నెల రోజులవుతున్నది. ఇప్పటి వరకు బోనస్ డబ్బులు రాలే. యాసంగిలో సాగు నీటికి తిప్పలయినా, బోనస్ వస్తుందన్న ఆశతో కష్టపడి సన్నరకం వడ్లను పండించిన. ప్రతిసారి ఎదురుచూపులు తప్పడం లేదు. రైతులంటే ఈ ప్రభుత్వానికి చిన్నచూపుగా ఉన్నది. కష్టపడి పండించిన పంట పైసలే సక్కగా ఇస్తలేరు. ఇంక రైతుబంధు ఇస్తరో ఇయ్యరో గ్యారెంటీ లేకుంటైంది.

# 103 శాతం బొగ్గు ఉత్పత్తి

**సింగరేణి(కొత్తగూడెం):** సింగరేణి సంస్థ 2025%-%26 ఆర్థిక సంవత్సరంలో 76 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో మే నెలలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11ఏరియాల్లోని 19 ఓ పెన్‌కాస్ట్ గనులకు, 21భూగర్భ గనులకు 56.50 మిలి యన్ లక్షలటన్నుల లక్ష్యానికి 58.22 లక్షల టన్ను లు 103 శాతం మాత్రమే సాధించినట్లు సింగరేణి తన గణాంకాల్లో తెలిపింది. కాగా సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11ఏరియాల్లోని భూగర్భగనుల్లో 4.90లక్షల టన్నుల లక్ష్యానికి 3.50లక్షల టన్నులు 72శాతం ఉత్పత్తి చేయగా, ఓపెన్ కాస్ట్ గనుల్లో 51.60 లక్షల టన్నులకు గాను 54.72 లక్షల టన్నులు 106 శాతం సాధించింది. ఓవరాల్‌గా 56.50 లక్షల టన్నుల లక్ష్యానికి 58.22లక్షల టన్నులు 103శాతం ఉత్పత్తి జరిగింది.

**మే మాసంలో మెరుగైన ఉత్పత్తి...**

గడచిన ఏప్రిల్‌లో సాధించిన ఉత్పత్తి (95శాతం) కంటే మే లో 103 శాతం అంటే 8 శాతం (నెలవారీ ఉత్పత్తి) అదనంగా ఉత్పత్తి జరిగింది. అంతేకాకుండా ఏప్రిల్‌లో మణుగూరు ఏరియా 10.88 లక్షల టన్నులు సాధించి మొదటి స్థానంలో నిలవగా, ఆర్జీ%-%2 ఏరియా 4.99 లక్షల టన్నులు సాధించి రెండో స్థానంలో నిలిచింది. మే నెలలో 5 ఏరియాలు (కొత్తగూడెం 107 శాతం, మణుగూరు 119 శాతం, శ్రీరాంపూర్ 100 శాతం, ఆర్జీ%-%2 133 శాతం, ఆర్జీ%-%3 100 శాతం,) 100 శాతం సాధించాయి. సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లోని భూగర్భ



గనులు, ఓపెన్ కాస్ట్ గనుల్లో 49.90 లక్షల టన్నులు 95 శాతం సాధించగా, మే లో 10.81 లక్షల టన్నులు 99శాతం అంటే గతంలో కంటే మరో 4శాతం అదనంగా సాధించింది.

**తీరు మార్చుకోని ఆరు ఏరియాలు..**

సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల్లో మే మాసంలో ఐదు ఏరియాలు మాత్రమే 100 శాతం ఉత్పత్తి సాధించగా, మిగిలిన ఆరు ఏరియాలు వెనుకంజలో ఉన్నాయి. అయితే సింగరేణి సంస్థ ఉన్నతాధికారులు ఏరియాలలోని భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులకు నిర్దేశించిన నెలవారి, వార్షిక లక్ష్యాలను కచ్చితంగా సాధించాలని రివ్యూ మీటింగ్‌లలో పలుమార్లు చెప్పినప్పటికీ అధికారుల పనీతీరులో మార్పు రాలేదు.

**లక్ష్యంసాధించిన కొత్తగూడెం మణుగూరు, ఆర్జీ%-2...**

మే మాసంలో కొత్తగూడెం ఏరియా 107శాతం, వార్షిక లక్ష్యం 100శాతం సాధించగా, మణుగూరు ఏరియా మే నెలలో 119శాతం, వార్షిక లక్ష్యంలో 118శాతం సాధించినప్పటికీ ఓవరాల్‌గా కొత్తగూడెం ఏరియా 13.96 లక్షల టన్నులు, వార్షిక లక్ష్యం 26.04 లక్షల టన్నులు సాధించి సింగరేణి వ్యాప్తంగా అగ్రస్థానంలో ఉండగా, మణుగూరు ఏరియా మేలో 11.74 లక్షల టన్నులు, వార్షిక లక్ష్యంలో 22.63 లక్షల టన్నులు సాధించి రెండో స్థానంలో నిలిచాయి. కంపెనీ రెండు నెలలో 108 లక్షల్లో కొత్తగూడెం రీజియన్ 53 లక్షలు సాధించటం విశేషం. అయితే మిగతా రెండు రీజియన్‌లు 55 లక్షల టన్నులు సాధించటం గమనార్హం. కాగా, ఆర్జీ%-%2 ఏరియా మే నెలలో 133 శాతం, రెండు నెలలో 159 శాతం సాధించి మూడు స్థానంలో ఉంది.

## ఖమ్మంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నూతన భవనం ప్రారంభం

**-రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పొంగులేటి ఆఫీస్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి**



**ఖమ్మం (సూర్య ప్రతినిధి)** ఖమ్మం నగరంలో మమతా రోడ్ నందు గల ప్రతిష్టాత్మకంగా అంతర్జాతీయ ప్రమాణాలతో నడపబడుతున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విజయవంతంగా మూడు సంవత్సరాలు పూర్తిచేసుకుని నాలుగవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంలో నూతనంగా మరింత అత్యాధునిక టెక్నాలజీతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థుల అభివృద్ధి లక్ష్యంగా వారి మానసిక పురోగతికై నిర్మించబడిన వశిష్ట క్యాంపస్ ని ఈనెల జూన్ 8 ఆదివారం ఉదయం 7:32 ని అత్యంత వైభవంగా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు నగరంలో అతిరథ మహారధులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కడారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు అంతా తరగతి గదులలోనే ఆధారపడి ఉంది అని అక్కడ ఎంత నాణ్యమైన విద్యను ఇస్తే వారి భవిష్యత్తు అంత ఉన్నతంగా తీర్చిదిద్దిన వాళ్లమవుతామని నిర్బంధ విద్యకి పూర్తిగా తాను వ్యతిరేకమని విలువలతో కూడిన విద్య అందించడానికి తమ ఉపాధ్యాయ బృందం ఎప్పటికీ కృషి చేస్తుందని అత్యుత్తమ ఉపాధ్యాయ బృందం మా పాఠశాల ప్రత్యేకతగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రణధీర్ మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి ధ్యేయంగా పాఠశాల పురోగతికి అహర్నిశలు అందరూ కృషి చేస్తామని భవిష్యత్తులో అత్యున్నత ఫలితాలని అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## నేలకొండపల్లిలో గర్ల్స్ హైస్కూల్ టీచర్ల బడిబాట






**ఖమ్మం (సూర్య ప్రతినిధి)** నేలకొండపల్లి గర్ల్స్ హైస్కూల్ టీచర్లు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఉచితంగా పాఠ్య పుస్తకాలు ఉచిత మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని టీచర్ ట్రైనింగ్ అనుభవం ఉన్న టీచర్లు పనిచేస్తున్నారని విద్యార్థులను చేర్పించాలని నేలకొండపల్లిలో కరపత్రాలు పంచుతూ బడిబాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు రాగాలత సునీత పాఠశాల సిబ్బంది రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై ఫైర్ కానిస్టేబుల్ అసభ్యంగా ప్రవర్తన ఆపై దాడి... పోలీసులకు ఫిర్యాదు

**మోత్కూర్, జూన్ 08( సూర్య ప్రతినిధి ):** యాదాద్రి భువనగిరి జిల్లా : మోత్కూరు మండలంలోని అనాజిపురం గ్రామంలో అదే గ్రామానికి చెందిన ఫైర్ కానిస్టేబుల్ కిరాణా షాప్ నిర్వహిస్తున్న మహిళలపై దాడి తీసి అసభ్యంగా ప్రవర్తించాడు.బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం, అనాజిపురం గ్రామంలోని తన ఇంట్లో ఇరుకుల సంతోష్ లక్ష్మి అనే మహిళ కిరాణా షాపు నిర్వహిస్తుంది. శనివారం రాత్రి 10:30 సమయంలో అదే గ్రామానికి చెందిన మలిపెద్ది మహేందర్ రెడ్డి అని ఫైర్ కానిస్టేబుల్ బీర్లు ఇవ్వాలని ఇంటి దగ్గరికి వెళ్లి గొడవ చేసాడు. రాత్రి సమయంలో



డోర్లు తీయకపోయేసరికి, బూతులు తిడుతూ డోర్లను తన్నడం మొదలుపెట్టాడు. ఎవరు అని సదరు మహిళ అడగ్గా, బీర్లు ఇవ్వాలని మహేందర్ రెడ్డి డిమాండ్ చేశాడు. ఈ సమయంలో ఇవ్వడం కుదరదని తెగేసి చెప్పినప్పటికీ బూతులు తిట్టాడు. డోర్ తీసి, బయటికి వచ్చి, ఇక్కడ నుండి వెళ్లిపోవాలని చెప్పడంతో ఆమెపై దాడికి తెగబడ్డాడు. నైటీలో ఉన్న మహిళపై దాడి చేసి, నైటీని చిప్పేసాడు. గొడవ చూసి భర్త బయటికి రాగా, దిక్కున చోట చెప్పుకో, నేను పోలీస్ ని, ఎప్పుడు వచ్చి అడిగిన, డోర్ తీయాలి, అడిగింది ఇవ్వాలి అని, మహిళ భర్త పై అక్కడ ఉన్న పెద్ద రాయి తీసుకుని దాడికి దిగాడు. గొడవ చూసిన ఇరువురు అక్కడి చేరుకోగా అడిగిన వారిపై కూడా దాడికి దిగాడు. బాధితురాలు 100 డైల్ చేసి, పిర్యాదు చేసింది. ఆదివారం ఉదయం బాధితురాలు పోలీస్ స్టేషన్ చేరుకొని వ్రాతపూర్వకంగా పిర్యాదు చేసింది. మోత్కూర్ ఫైర్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న, ఫైర్ కానిస్టేబుల్ మలిపెద్ది మహేందర్ రెడ్డి నా ఇంటికి అకారణంగా వచ్చి గొడవ చేసి, నాపై దాడి చేసి, వేసుకున్న డ్రెస్సులను చింపి, అసభ్యకరంగా ప్రవర్తించాడని ఫిర్యాదులు పేర్కొన్నారు. ఇదే విషయాన్ని బాధితురాలు విలేకరులకు తెలిపారు.



# చిరు ఫ్యాన్స్‌కి డబుల్ ట్రీట్ ఇవ్వబోతున్న అనీల్ రావిపూడి

మెగాస్టార్ చిరంజీవి కుర్ర హీరోలతో పోటీ పడుతూ సినిమాలు చేస్తున్నారు. ఆయన ఇటీవల విశ్వంభర చిత్ర షూటింగ్ పూర్తి చేసి ఇప్పుడు అనీల్ రావిపూడి దర్శకత్వంలో చేస్తున్నాడు. డైరెక్టర్ వశిష్టతో చేసిన విశ్వంభర చిత్రం సోషియో ఫాంటసీ సినిమాగా తెరకెక్కుతుంది . ఈ సినిమాలో త్రిష హీరోయిన్ గా నటిస్తుండగా, కీరవాణి విశ్వంభరకు సంగీతం అందిస్తున్నాడు.అయితే విశ్వంభర సినిమాపై ఇప్పటి వరకు ఎటువంటి అప్ డేట్ రాలేదు. కాని ఇటీవల మొదలైన అనిల్ రావిపూడి సినిమా మాత్రం పరుగులు పెడుతోంది. ఇక ఈసినిమా స్టార్ట్ అయిన అప్పటి నుంచి నిత్యం ఏదో ఒక వార్త టాలీవుడ్‌లో హల్‌చల్ చేస్తూనే ఉంది. ఈ మూవీ ఇప్పటికే తొలి షెడ్యూల్ పూర్తి చేసుకున్నట్లు తెలుస్తుండగా, మరి కొద్ది రోజులలో రెండో షెడ్యూల్ మొదలు పెట్టనున్నారట. చిరంజీవి కెరీర్లో 157వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్టైనర్లో చిరంజీవి డ్యూయల్ రోల్ లో కనిపించనున్నారనే వార్త ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అయింది. రెండు పాత్రలలో ఒక పాత్ర వింటేజ్ చిరంజీవిని గుర్తు చేసేలా ఉంటుందని, మరో పాత్ర ఫుల్ యాక్షన్ మోడ్‌లో ఉంటుందట. అయితే దీనిపై మూవీ టీమ్ నుంచి ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. కాని టాలీవుడ్ సర్కిల్ లో మాత్రం ఈ రూమర్ షికారు చేస్తోంది.ఇప్పుడు నయనతార , చిరంజీవిపై ఫ్యామిలీ సీన్స్ చిత్రీకరిస్తున్నాడట అనీల్ రావిపూడి. వారిద్దరి మధ్య వచ్చే కామెడీ సీన్స్ చాలా బాగా వచ్చాయని అంటున్నారు. ఈ సీన్స్ సినిమాకి హైలైట్ అవుతాయని అంటున్నారు. ఈ సినిమాను సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరంజీవి గత సినిమాలన్నీ యాక్షన్ డ్రామాలు కాగా, ఈసారి ప్యూర్ కామెడీ ఎంటర్‌టైనర్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా కోసం మెగా ఫ్యాన్స్ తో పాటు, కామన్ ఆడియన్స్ కూడా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మెగా157 సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా, ఆయన ఈ మూవీ కోసం అద్భుతమైన బాణీలు రూపొందిస్తున్నట్టు తెలుస్తుంది.



# ఓటీటీలో ఆకట్టుకుంటున్న రీతూ వర్మ తొలి వెబ్ సిరీస్

బ్యూటిఫుల్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ రీతూ వర్మ నటించిన తొలి వెబ్ సిరీస్ 'దేవిక అండ్ డాని. 'శ్రీకారం' ఫేమ్ బి. కిశోర్ ఈ సిరీస్ కి దర్శకత్వం వహించగా, సూర్య వశిష్ట, శివ కందుకూరి హీరోలుగా నటించారు. పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈ కామెడీ, హారర్ వెబ్ సిరీస్ ప్రస్తుతం జియో హాట్ స్టార్ స్ట్రీమింగ్ అవుతుంది. రీతు వర్మ ఓటీటీ లో డెబ్యూ , పల్లెటూరి అమ్మాయి గా క్యారెక్టర్ కి చాలా బాగా సెట్ అయింది అందంగా ఉంది , టీచర్ గా ప్రాబ్లం వస్తే ఎదిరించే అమ్మాయి లాగా బాగా చేసింది. సూర్య వశిష్ఠ స్క్రీన్ ప్రెజెన్స్ బాగుంది , శివ కందుకూరి పల్లెటూరి అబ్బాయి గా బాగా సెట్ అయ్యాడు. సుబ్బరాజు నీ పల్లెటూరి క్యారెక్టర్ లో కొత్తగా అనిపించాడు. చాలా రోజుల తర్వాత కోవై సరళ గారు ఒక మంచి పాత్రలో కనిచించారు... సిరీస్ కి ఫ్రెష్ ఫీలింగ్ అనిపించింది.




# గోపీచంద్ మలినేనితో మరోసారి చేతులు కలిపిన బాలకృష్ణ

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ రెండు రోజుల్లో తన 65వ పుట్టినరోజును జరుపుకోబోతున్నాడు. ఈ క్రమంలోనే ఆయన బర్త్‌డే సందర్భంగా వరుస అప్‌డేట్‌లు రాబోతున్నాయి. ఇప్పటికే అఖండ 2 టీజర్‌ను ప్రకటించిన చిత్రయూనిట్ తాజాగా మరో అప్డేట్‌ను ప్రకటించారు. తనకు వీరసింహారెడ్డి లాంటి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలయ్య తన తదుపరి సినిమాను చేయనున్నాడు.




# షూటింగ్ పూర్తిచేసుకున్న కార్తీ 'సర్దార్ 2'

తమిళ నటుడు కార్తీ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రాలలో సర్దార్ ఒకటి. పీఎస్ మిత్రన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం తమిళంతో పాటు తెలుగులోనూ రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. అయితే ఈ సినిమాకు తాజాగా సీక్వెల్‌ను రాబోతున్న విషయం తెలిసిందే. పీఎస్ మిత్రన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మాళవిక మోహనన్ కథానాయకగా నటిస్తుంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసిన చిత్రయూనిట్ తాజాగా సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా షూటింగ్ తాజాగా కంప్లీట్ చేసుకున్నట్లు కార్తీ సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. థాయిలాండ్‌లోని హోవా హిన్ ఎయిర్‌పోర్ట్‌లో చిత్రయూనిట్‌తో కేక్ కట్ చేస్తూ.. సర్ధార్ 2 షూటింగ్ పూర్తయినట్లు తెలిపాడు. 'సర్దార్ 2' సినిమాకు యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. పార్ట్ 1కు జీవీ ప్రకాష్ కుమార్ సంగీత దర్శకుడిగా పని చేయగా, సీక్వెల్‌కు యువన్ శంకర్ రాజాను తీసుకోవడం సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచుతోంది. అంతేకాకుండా, ఈ సీక్వెల్‌లో స్టార్ నటుడు ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటించబోతున్నారు. 'సర్దార్ 2' చిత్రాన్ని ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై లక్ష్మణ్ కుమార్, ఇషాన్ సక్సేనా నిర్మిస్తున్నారు.

# కన్నప్ప ఓటీటీ గురించి మంచి విష్ణు క్లారిటీ

ప్రస్తుతం తెలుగు సినిమా వ్యవహారాలు దాదాపు ఓటీటీ సంస్థల చేతుల్లోకి వెళ్లిపోయాయి. మూవీని ఏ తేదీన థియేటర్లలో విడుదల చేయాలనేది వారే నిర్ణయిస్తున్నారు. పాన్ ఇండియా మూవీస్‌కి పర్లేదు గానీ చాలామంది చిన్న, మీడియం బడ్జెట్ పెట్టే నిర్మాతలు.. తమ చిత్రాల్ని పూర్తి చేసినా సరే రిలీజ్ చేయలేకపోతున్నారు. ఈ క్రమంలోనే మంచు విష్ణు 'కన్నప్ప' ఓటీటీ గురించి పలు రకాల రూమర్స్ వినిపిస్తున్నాయి. వాటి గురించి అడగ్గా.. విష్ణు తాజా ఇంటర్వ్యూలో సమాధానమిచ్చాడు. 'కన్నప్ప' ఓటీటీ డీల్ కుదిరిందా? అని అడగ్గా.. 'వాళ్లు ఓ ఫిగర్ చెప్పారు అది నాకు నచ్చలేదు. హిట్ అయ్యాక అమ్మితే ఎంత ఇస్తారని అడిగాను. అప్పుడు వాళ్లు చెప్పిన ఫిగర్ నాకు నచ్చింది. డబ్బులు రెడీ చేస్కోండి. విడుదలయ్యాక వస్తాను అని చెప్పాను' అని విష్ణు చెప్పుకొచ్చాడు. ఇతడి కాన్ఫిడెన్స్ చూస్తుంటే సినిమాపై చాలా నమ్మకంతోనే ఉన్నాడనిపిస్తుంది. చూడాలి మరి ఫలితం ఎలా వస్తుందో? మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'. గత చిత్రాలు సరిగా ఆడకపోవడంతో చాన్నాళ్ల పాటు గ్యాప్ తీసుకుని ఈ సినిమా చేశాడు. భారీ బడ్జెట్ పెట్టి స్వయంగా నిర్మించాడు. ఇందులో ప్రభాస్, మోహన్ లాల్, మోహన్ బాబు, అక్షయ్ కుమార్, కాజల్.. ఇలా చాలామంది స్టార్స్ కీలక పాత్రలు పోషించారు. మార్కెట్ పరంగా చూసుకుంటే దక్షిణాది స్టార్స్ చాలామంది ఉన్నారు. సినిమా హిట్ అయితే ఓటీటీల నుంచి డిమాండ్ ఉండొచ్చు. ఒకవేళ తేడా కొడితే మాత్రం అంతే సంగతులు. జూన్ 27న 'కన్నప్ప' సినిమా థియేటర్లలోకి రానుంది. చాన్నాళ్ల క్రితం తొలుత ఓ టీజర్ రిలీజ్ చేయగా.. విపరీతమైన ట్రోలింగ్ వచ్చింది. కాస్త గ్యాప్ తీసుకుని మరో టీజర్ రిలీజ్ చేయగా, నెగిటివిటీ కాస్త తగ్గింది. ప్రస్తుతం ప్రమోషన్ల బాధ్యత విష్ణునే తీసుకున్నాడు. పలు ఇంటర్వ్యూలు ఇస్తూ బిజీగా ఉన్నాడు. త్వరలో తెలుగు రాష్ట్రాల్లో ఈవెంట్ చేయబోతున్నాడు. దీనికి ప్రభాస్ కూడా హాజరవుతాడని టాక్.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.